ప్రజాశక్తి

మంగళవారం 14 మార్చి 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

బెరంపార్కులో వాటర్ స్పోర్ట్స్ అకాడమీకి స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో తహశీల్దారు మాధురి తదితరులు

బెరంపార్కులో వాటర్ స్పోర్ట్స్ అకాడమీ : కలెక్టర్

ప్రజాశక్తి - భవానీపురం : వాటర్ స్పోర్ట్స్‌లో పలు విభాగాల్లో క్రీడాకారులకు శిక్షణ అందించి అంతార్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వాటర్ స్పోర్ట్స్ ఆకాడమీని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. ఇందుకు అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. జాతీయ స్థాయిలో వాటర్ స్పోట్స్‌కు సంబంధించిన వివిధ క్రీడాంశాల్లో క్రీడాకారులు ప్రతిభ కనపరుస్తున్నారని తెలిపారు. ఈనేపథ్యంలో వాటర్ స్పోర్ట్స్‌కు సంబంధించి క్రీడాకారులకు వివిధ అంశాలలో శిక్షణ ఇచ్చేందుకు అనువుగా అకాడమీ ఏర్పాటుకు అవసరమైన పర్యటక శాఖ స్థలాన్ని సోమవారం కలెక్టర్ డిల్లీరావు, డిస్టిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ, రెవెన్యూ అధికారులతో బెరం పార్కును పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లాడుతూ జాతీయ, అంతార్జాతీయ స్థాయిలో వాటర్ స్పోర్ట్స్ విభాగంలో రాష్ట్ర, జిల్లాస్థాయి క్రీడాకారులకు మరింత మెరుగైన శిక్షణ అందించేందుకు దీనిని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ముఖ్యంగా వాటర్ స్పోర్ట్స్ విభాగంలో రోయింగ్, కెనాయినింగ్, కయాకింగ్ అంశాలపై శిక్షణ అందించి అత్యుత్తమ క్రీడా కారులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటికే వాటర్ స్పోర్ట్స్ పలు విభాగాలలో క్రీడాకారులకు తాత్కాలింగా శిక్షణ అందిస్తున్నా రని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఎ సిఇవో శ్రీనివాసరావు, చీఫ్ కోచ్ అజీజ్, తహాశీల్దారు మాధురి, టూరిజం అధికారులు పాల్గొన్నారు.

ఆ బ్యారేజీల సంగతేంటి?

- అమలుకు నోచని ప్రతిపాదనలు
- నిధుల కేటాయింపు శూన్యం
- ఈసారైనా కేటాయింపులు జరిగేనా !
- నేటి నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కృష్ణాజిల్లాలో కీలక ప్రాజెక్టులు నిధుల్లేక నీరసించాయి. మౌలిక వసతులైన రహదారులు, తాగునీరు ప్రాజెక్టులు ముందుకు సాగడం లేదు. కృష్ణాజిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు సైతం అమలుకు నోచుకోలేదు. మరో ఏడాదిలో సార్వత్రిక ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో మంగళవారం నుండి జరిగే రాష్ట్ర అసెంబ్లీ నూతన బడ్జెట్ (2023-24) సమావేశాలు కీలకంగా మారాయి. ఈసారి బడ్జెట్లోనైనా జిల్లాలో ముందుకు సాగని ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తారనే ఆశతో ప్రజలు ఉన్నారు.

కృష్ణా నదీ గర్భంలో ఇసుక, బుసక తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. భూగర్భ నదీపాయల్లో రీచార్జి తగ్గిపోతోంది. సముద్రపు ఉప్పునీరు ఖాళీ అయిన అంతర్గత నదీ పాయల్లో చేరుతోంది. పలు ప్రాంతాల్లోని పంపులు, వ్యవసాయ బోర్లలో నీరు ఉప్పు నీరుగా మారుతోంది. వ్యవసాయ క్షేత్రాలు చౌడుబారుతున్నాయి. ఈనేపథ్యంలోనే భూగర్భజాలలు పరిరక్షణ, తాగు, సాగునీటి అవసరాలకు ప్రకాశం బ్యారేజీ దిగువన రెండు కొత్త బ్యారేజీల నిర్మాణానికి జలవనరులశాఖ ప్రతిపాదనలు చేసింది. ప్రకాశం బ్యారేజీకి 16 కిలోమీటర్లు దిగువన చోడవరం వద్ద రూ.2,235.42 కోట్లతో, అలాగే 67 కిలోమీటర్ల దిగువన మోపిదేవి మండలం బండికోళ్ళలంక వద్ద రూ.2,526. 39 కోట్లతో మొత్తం ఈ రెండు ప్రాజెక్టులకు మొత్తం రూ.4,761.42 కోట్ల నిధులు అవసరమని ప్రభుత్వం అంచనా వేసింది. అలాగే జలజీవన్ మిషన్లో భాగంగా తీసుకు వచ్చిన ఇంటింటికి కుళాయి పథకానికి కూడా నిధులు విడుదల కాకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. జాతీయ ఉపాధి హామీ పథకం కాంపోనెంట్ నిధులతో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షణలో చేపట్టిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లకు సంబంధించిన రూ.22 కోట్ల మేర బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. జగనన్న కాలనీల్లో మౌలిక వసతులకు నిధుల లేమి వెన్నాడుతోంది. అవనిగడ్డ నియోజకవర్గంలోని పలు కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు వ్యయం భారీగా పెరిగిపోయింది. అధికారులు తిరిగి అంచనాలను సిద్ధం చేశారు. ఈ నియోజకవర్గంలోని అవుట్‌ఫాల్ స్లూయిజ్ల మరమ్మతులకు డ్రయినేజీ విభాగం రూ.8 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వివిధ సందర్భాలలో పెడన, అవనిగడ్డ నియోజకవర్గాల్లో పర్యటించినప్పుడు పలు వరాలను కురిపించారు. రహదారుల నిర్మాణాలు, తాగునీటి ప్రాజెక్టులకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినా ఆచరణకు నోచుకోలేదు. ఈ హామీల అమలుకు కోట్లాది రూపాయలు విడుదల చేయాల్సి ఉంది. నిధుల్లేక ఆర్‌అండ్‌బి రహదారుల నిర్మాణం, మరమ్మతుల పనులు పెండింగ్లో పడ్డాయి. శిథిలావస్థకు చేరిన వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినా నిధులు విడుదల కాలేదు. నాడు నేడు రెండో దశలో నిధులు విడుదలకాక పాఠశాలల అభివృద్ధి కుంటుపడింది. వ్యవసాయ రంగానికి సంబంధించి ధాన్యం సేకరణలో రైతులను సమస్యలు వెన్నాడుతున్నాయి. లక్ష్యం పూర్తయిందనే కారణంతో 15 రోజులపాటు ఆన్‌లైన్ సేకరణను ప్రభుత్వం నిలిపివేసింది. అయితే కొనుగోలు లక్ష్యాన్ని ఇటీవలే ప్రభుత్వం పెంచింది. ఈ మధ్యకాలంలో ఆఫ్‌లైన్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తిరిగి ఆన్‌లైన్ చేయడానికి అంగీకరించడం లేదు. ఆఫ్‌లైన్లో సేకరించిన 50 వేల టన్నుల ధాన్యానికి మిల్లర్లు నగదు చెల్లించాలని అధికారులు సూచిస్తున్నారు. ధాన్యం తోలిన రైతులు నెల రోజులుగా నగదు అందక అవస్థలు పడుతున్నారు.

ప్రకాశం బ్యారేజ్ దిగువన చోడవరం వద్ద ప్రతిపాదించిన బ్యారేజ్ ప్రాంతం

జనసేన ఆవిర్భావ సభకు

బందరు ముస్తాబు

- భారీగా ఏర్పాట్లు
- బ్యానర్లు, ఫ్లెక్సీలు జెండాలు కటౌట్లతో అలంకరణ
- వేదికపై, గ్యాలరీల్లో ఎల్‌ఇడి స్క్రీన్లు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

జనసేన పార్టీ పదో ఆవిర్భావ సభకు కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలం సుల్తానగర్లో భారీగా ఏర్పాట్లు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది కారకర్తలు, అభిమానులు తరలి వస్తారని పార్టీ అంచనా వేస్తోంది. అందుకు తగిన విధంగా 35 ఎకరాల్లో సభా ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. మహిళలు, ఐటి సెల్, సోషల్‌మీడియా, మీడియా, విఐపిలు, కార్యకర్తలకు 10 గ్యాలరీలను ఏర్పాటు చేశారు. ఆయా (మిగతా 6లో)

బహిరంగ సభకు సిద్ధమైన వేదిక, అంతర్‌చిత్రంలో సభా ప్రాంగణం; జాతీయ రహదారిపై ఫ్లెక్సీలు, బ్యానర్లు

2 గంటలకు సభ ప్రారంభం

మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఆవిర్భావ సభ ప్రారంభమవుతుంది. ముందుగా ముఖ్య నేతల ప్రసంగాలుంటాయి. 5గంటలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సభా ప్రాంగణానికి చేరుకుంటారు.

బైక్ ర్యాలీకి అనుమతి లేదు : పోతిన మహేష్‌కు నోటీసులు

వన్‌టౌన్ : జనసేన పార్టీ ఆవిర్భావ సభకు విజయవాడ నుండి బందరు వరకు తలపెట్టిన బైక్ ర్యాలీకి అనుమతిలేదని పేర్కొంటూ ఆ పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్‌కు సోమవారం రాత్రి మచిలీపట్నం నుండి వచ్చిన ఎస్‌ఐ సత్యనారాయణ నోటీసులు అందజేశారు. విజయవాడలోని ఆయన స్వగృహంలో పోతినను ఎస్‌ఐ కలిసి నోటీసు అందజేశారు. నిబంధనలను అతిక్రమించినవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దీనిపై మహేష్ స్పందిస్తూ వైసిపి ఆవిర్భావ సభకు లేని ఆంక్షలు తమ సభకు ఎందుకని మండిపడ్డారు.

జాతీయ రహదారిపై ర్యాలీలు, సభలు జరిపితే చర్యలు : ఎస్‌పి

మచిలీపట్నం అర్బన్ : జనసేన పార్టీ ఆవిర్భావం సందర్భంగా అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా స్పష్టం చేశారు. జాతీయ రహదారిపై ర్యాలీలు, సభలకు అనుమతి లేదని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా పోలీస్ యాక్ట్-30 అమల్లో ఉందన్నారు. జాతీయ రహదారిపై ప్రయాణాలు సాగించే సామాన్య ప్రజలు, అత్యవసర సర్వీసులైన మెడికల్, ఫైర్, వాహనాలకు ఎటువంటి అంతరాయం కలిగించరాదని పేర్కొన్నారు.

నందిగామలో కెవి ఏర్పాటుకు ప్రతిపాదన

ప్రజాశక్తి - నందిగామ

దేశవ్యాప్తంగా 152 నూతన కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందాయని కేంద్రం వెల్లడించింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 9 ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామలో ఏర్పాటుకు కూడా ప్రతిపాదన అందినట్లు కేంద్రం వెల్లడించిన ప్రతిపాదిత జాబితాలో పేర్కొన్నారు.

పిఎస్‌సిఎంఆర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: వన్‌టౌన్ కొత్తపేటలో గల పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో 15వ కళాశాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఎంతో రంగ రంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎపి ఎస్‌సిహెచ్‌ఇ చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుతున్న ఆధునిక టెక్నాలజీలో పట్టు సాధించినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.వి.ఆర్. ప్రసాదరాజు మాట్లాడుతూ యువత సృజనాత్మకతతో కూడిన ఆవిష్కరణలను రూపొందించినప్పుడే దేశ భవిష్యత్తు దేదీప్యమానంగా ఉంటుందన్నారు. కళాశాల సెక్రటరీ పి. లక్ష్మణ స్వామి మాట్లాడుతూ ఆధునిక సమాజంలో టెక్నాలజీలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగానే విద్యార్థులను తయారు చేసే అన్ని విషయాలలో తమ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది ఎల్లప్పుడూ ముందుంటారని గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మీనారాయణ వార్షిక నివేదికను తెలియజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ స్థాయిలో మొదట ర్యాంకు సాధించిన ఎస్. తనూజ లక్ష్మి ప్రవంతిని బంగారు పతకంతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఉత్తమ విద్యా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.

దుర్గగుడి జూనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గమ్మ దర్శనార్థం వచ్చిన యాత్రికులకు రూ.500 టిక్కెట్లు మూడు టిక్కెట్లకు రూ.1500 తీసుకుని వాటికి రూ.100 మూడు టిక్కెట్లు ఇచ్చిన వైనంపై సంబంధిత కౌంటర్ ఉద్యోగి రమేష్‌ను ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ సోమవారం సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ అమ్మవారి దర్శనార్థం కాకినాడకు చెందిన ఓ కుటుంబం ఆదివారం ఆలయానికి విచ్చేశారు. విచ్చేసిన భక్తుల నుంచి మూడు రూ.500 టికెట్లకు డబ్బులు తీసుకుని వాటికి ఐదులుగా రూ.100ల టికెట్లు మూడు ఇచ్చిన ఘటన ఆదివారం మహా మండపం టిక్కెట్ల కౌంటర్‌లో చోటుచేసుకుంది. అయితే టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు రూ. 100 టికెట్లతో రూ. 500 టికెట్లు క్యూలైనులోకి వెళ్తుండగా స్కానింగ్ చేసే ఆలయ అధికారులు ఇటు అనుమతి లేదని చెప్పడంతో వారు అవాక్కయ్యారు. తాము రూ. 500ల టిక్కెట్లు మూడు ఇమ్మని కౌంటర్‌లో రూ.1500 ఇచ్చామని, అవే టిక్కెట్లు ఇచ్చారని అనుకున్నామని వారు దేవస్థానం అధికారులకు తెలిపారు. వారిని ఇఓకు ఫిర్యాదు చేయమని చెప్పటంతో భక్తులు ఇఓ భ్రమరాంబ దృష్టికి తీసుకెళ్లారు. రూ.500 తీసుకుని రూ.100 టిక్కెట్లు ఇచ్చిన నేపథ్యంలో విచారణ చేసిన ఇఓ భ్రమరాంబ సోమవారం సంబంధిత ఆలయ జూనియర్ అసిస్టెంట్ రమేష్‌ను సస్పెండ్ చేశారు.

స్పందనలో 108 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: స్పందన ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీ సమస్యను అర్థం చేసుకుని, ఆలోచించడం ద్వారా పరిష్కార మార్గాలను కనుగొన్ని సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించే స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్‌లు ప్రజల నుండి 108 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీని ముందు క్షుణ్ణంగా చదివి సమస్యను అర్థం చేసుకుని ఆలోచించే పరిష్కార మార్గం కనుగొంటే అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించవచ్చునని ఇటువంటి దోరణిని అధికారులు అవలంభించాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అధికారులకు సూచించారు. సమస్యను పరిష్కరించాలనే ఆసక్తి ఉన్నప్పుడే సమస్య పరిష్కారానికి మార్గం సుగుమం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌వో పి కోమలి పద్మ, ఐసిడిఎస్ పీడి జి. ఉమాదేవి, డియంహెచ్‌వో డా. యం సుహాసిని, పశుసంర్థక శాఖ జెడి కె. విద్యాసాగర్, డిసివో సిహెచ్ శైలజ, డిఆర్‌డిఏ పీడి కె.శ్రీనివాసరావు, సచివాలయ ప్రత్యేక అధికారి అనురాధ ఇతర అధికారులు పాల్గొన్నారు.

చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పదవ తరగతి పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని,చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ప్రధానోపాధ్యాయులను కోరారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మొగల్‌రాజపురంలోని సిద్ధార్ధ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో సోమవారం జిల్లాకు చెందిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల విద్యా శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేది నుండి 18వ తేది వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించిందరన్నారు. జిల్లా వ్యాప్తంగా 30,134 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు ఉన్న 15 రోజులు వ్యవది ఎంతో కీలకమైనదన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి అర్థమయ్యే రీతిలో బోధించి పరీక్షలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయాలన్నారు. పరీక్ష లకు హాజరయ్యే పద్ధతి, ప్రశ్నకు సంబంధించి జవాబు వ్రాసే విధానం వంటి విషయాలను విద్యార్థులకు సూచించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఒత్తిడిని తట్టుకుని పరీక్షలను ప్రశాంతంగా వ్రాసేవిధంగా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. గత పరీక్షల మాధిరిగా కాకుండా ఈ ఏడాది కేవలం ఆరు పేపర్లను మాత్రమే విద్యార్థులు వ్రాయవలసి ఉంటుందన్నారు. పరీక్షకు పరీక్షకు మధ్య రెండు నుండి మూడు రోజులు వ్యవది ఉన్నందున రాయాల్సిన ఆ సబ్జెక్టుపై విద్యార్థులకు విశధీకరించేలా ప్రత్యేక దృష్టి పెడితే మంచి ఫలితాలను సాధించగలుగుతారన్నారు. నూరు శాతం ఫలితాలను సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. పరీక్షల ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు ఇంటి వద్ద చదువుకుని పరీక్షలకు హాజరు అవుతారనే ఉద్దేశాన్ని విడనాడి పాఠశాలలోనే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఇప్పటి నుంచి ఉపాధ్యాయులు పరీక్షలు పూర్తి అయ్యేవరకు ఏ ఒక్క రోజు పాఠశాలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో పాటు మిగిలిన తరగతుల విద్యార్థులపై కూడా ఆదే శ్రద్ధ కనపరచాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కిశోరాబాలికలలో రక్త హీనతను నివారించేందుకు సరఫరా చేస్తున్న ఐరన్ ట్యాబ్‌లెట్లను తప్పనిసరిగా వినియోగించేలా పర్యవేక్షించాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు. సమావేశంలో డిఇవో సివి రేణుక, స్కూల్ ఇన్‌స్పెక్టర్ కొండ. రవికుమార్, డిప్యూటి డిఇవో గౌరిశంకర్, గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ అసిస్టెంట్ కమీషనర్ కె.వి.ఎన్. కుమార్, డిసిఇబి సెక్రటరీ ఉమర్ అలీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ హాల్‌టికెట్లు ఇవ్వని కళాశాలలపై చర్యలు : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సోమేశ్వరరావు, సిహెచ్.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో ఇంటర్ బోర్డు అధికారులను కోరారు. మార్చి 15వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రయివేటు, కార్పొరేట్, ఎయిడెడ్ కళాశాలల విద్యార్థులు ఫీజులు చెల్లించలేదని కొంత మంది హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. దీనిపై ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే కలుగచేసుకుని ప్రతి విద్యార్థికి హాల్ టికెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఇంటర్ బోర్డు అధికారులు వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లును డౌన్‌లోడ్ చేసుకునే విధానం ప్రవేశపెట్టారన్నారు కాని ఇపుడు హాల్ టికెట్లు ప్రిన్సిపాల్ చేతల మీదుగా ఇస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రులను, విద్యార్థులని ఫీజులు కడితేనే ఇస్తామని చెపుతున్నారన్నారు. ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ హాల్ టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కార్పొరేట్ విద్యా సంస్థలైన శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా పదే పదే తిప్పుతున్నారని దీనిపై ఇంటర్ బోర్డు అధికారులుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తక్షణమే పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి హాల్‌టికెట్లు ఇవ్వాలన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న మేయర్, పక్కన కమిషనర్

విఎంసి స్పందనకు 16 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. విఎంసిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించిన మేయర్, కమిషనర్‌లు మాట్లాడారు. ప్రజాసమస్యల పరిష్కార దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందనలో వస్తున్న అర్జీల పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులు సత్వరమే దృష్టి సారించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ ద్వారా కల్పిస్తున్న మౌలిక సదుపాయాలలో ప్రజలు తెలిపిన సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్పందన కార్యక్రమములో పట్టణ ప్రణాళిక విభాగంనకు సంబంధించి ఏడు అర్జీలు, ఇంజనీరింగ్ విభాగంనకు సంబందించి ఏడు, యు.సి.డి- ఒకటి, రెవిన్యూ ఒకటి అర్జీ వచ్చింది. కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) యం.శ్యామల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి) శకుంతల, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ (అమత్) డా.కె.బి.ఎన్.ఎస్ లతా, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాసు, మేనేజర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇన్‌హేలర్ల వినియోగంపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఆస్థమా చికిత్సలో ఇన్‌హేలర్లు ఎంతో ఉపయోగపడతాయని, ఇన్‌హేలర్ల వినియోగంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతయినా ఉందని ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టర్ ఎస్.వి.శివప్రసాద్‌రెడ్డి అన్నారు. సిప్లా లిమిటెడ్ ఆధ్వర్యంలో నగరంలోని ఓ హెూటల్‌లో ఆస్తమాపై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ ఆస్తమా నివారణకు ఇన్‌హేలర్ ఎంతో ఉపయోగపడుతుందని, అయితే చాలా మంది ఇన్‌హేలర్లను వినియోగించడంలో సరైన జాగ్రత్తలు తీసుకోరన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆస్తమా కేసులను పరిశీలిస్తే మన దేశంలోనే సుమారు 12 శాతం ఉన్నాయని అన్నారు. మరణాల సంఖ్య కూడా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్‌హేలర్ల వాడకంలో ఇంకా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

రాజీవ్‌గాంధీ పార్కులో పనులు పూర్తి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: రాజీవ్‌గాంధీపార్కులో మిగిలిపోయిన అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేసి, పార్కును అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సంబంధిత అధికారులను నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. రాజీవ్‌గాంధీపార్కును సోమవారం పరిశీలించిన కమిషనర్ పార్కు పరిస్థితిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంకా మిగిలిపోయిన వర్క్సును పూర్తి చేయడంతో పాటు మట్టి కుప్పలు, పాతపడిపోయిన ఇనుప స్క్రాప్ , ఇతర వేస్ట్ అన్నింటినీ అక్కడి నుంచి తొలగించాలని ఆదేశించారు.పార్కులో అహ్లాదకర వాతావరణం, పచ్చదనం, పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పార్కుకు చిన్నలు, పెద్దలు, అందరూ వచ్చి కొద్ది సేపు సేద తీర్చుకునే విధంగా, ఎంజాయ్ చేసేలా పార్కును అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విఎంసి అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, పార్క్ సూపర్ వైజర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయంగా పాలన : అవినాష్



ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్రంలో ప్రజలు ఏ నమ్మకంతో అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పజెప్పారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకొని వారి అభిమానాన్ని చూరగొనే విధంగా సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన అందిస్తున్నారని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దేవినేని అవినాష్ పేర్కొన్నారు. సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 15వ డివిజన్ 68వ సచివాలయం పరిధిలోని స్క్రూ బ్రిడ్జి వద్ద నుండి పడవలరేవు సెంటర్ వరకు నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లిన అవినాష్ ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాల లబ్ది వివరాల కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ డివిజన్ లో దాదాపు 12 కోట్ల రూపాయల అభివద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రతి ప్రాంతంలో రోడ్లు, సైడ్ డ్రైనేజీ, మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ,మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, వైసిపి నాయకులు వెంకటరెడ్డి, బాలాజీ, చిన్న, అబ్బు, రెహమాన్,కలాం, విశ్వనాథ్, బాల తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం బకాయిలు చెల్లించాలని ధర్నా

వినతిపత్రం అందిస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి ఘంటసాల : ధాన్యం బకాయి నగదు చెల్లించాలని పాపవినాశనం రైతు భరోసా కేంద్రం వద్ద పాపవినాశనం, గోగినేనిపాలెం గ్రామాలకు చెందిన రైతులు సోమవారం మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జనవరి నెలలో కొనుగోలు చేసిన ధాన్యం బకాయిలకు ఇంత వరకు నగదు చెల్లించలేదని, ఆన్ లైన్ ప్రక్రియలో ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసినట్లు తెలిపారు. 120 బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, వాటికి సంబందించిన బకాయిలు చెల్లించకుండా ప్రస్తుతం ఆన్ లైన్ ప్రక్రియలో కొత్తగా నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయటం సబబు కాదని రైతులు పేర్కొన్నారు. ఆర్.బి.కేల ద్వారా 75 కేజీల ధాన్యం రూ.1545ల ధర కొనుగోలు చేస్తున్నామని చెబుతుండగా, మిల్లర్లు 75 కేజీలకు రూ.1300లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అక్కడకు వచ్చిన ఏడి కె.మురళీ కృష్ణ, ఎస్ఐ కె.శ్రీనివాస్ రైతులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం బకాయిలు త్వరగా వచ్చేలా కృషి చేస్తానని రైతులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు అత్తలూరి గోపిచంద్, మునిపల్లి బుజ్జి, కుంపటి చిట్టిబాబు, డొక్కు అర్జునరావు, మురాల సుబ్రహ్మణ్యం, దేవన నాగేంద్రబాబు, డొక్కు లక్ష్మణరావు, నరసింహారావు, దేవినేని నాని బాబు, సుంకర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యను వెంటనే పరిష్కరించాలి

ఘంటసాల మండల పరిధిలో ధాన్యం కొనుగోలులో జాప్యం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ బి రామ్ నాయక్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం నాయకులు వాకా రామచంద్ర రావు మాట్లాడుతూ ఘంటసాల మండలం లో 1150 మంది రైతులకు గడిచిన రెండు నెలల నుంచి ఆర్బికేల ద్వారా సేకరించిన ధాన్యానికి ఇప్పటి కి ఆన్లైన్ చేయకపోవడం వల్ల ధాన్యం డబ్బులు పడలేదన్నారు. వెంటనే రైతుల సమస్యను పరిష్కరించి ధాన్యం డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌల రైతు సంఘం నాయకులు మేడంకి వెంకటేశ్వరావు, మురాల రాంబాబు, పువ్వల నాగేశ్వరావు, చిల్ల పండుబాబు, కొడాలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గన్నవరం మండల వైసిపి కన్వీనర్గా ప్రవీణ్కుమార్ నియామకం

ప్రజాశక్తి-గన్నవరం : పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు వస్తాయని గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గన్నవరం మండల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్గా మాజీ సర్పంచ్ నీలం ప్రవీణ్ కుమార్ (బాలు) ను నియమిస్తూ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. నీలం బాలు సర్పంచిగా పనిచేయడం ద్వారా, గతంలో పార్టీలో పలు కీలక బాధ్యతల్లో పనిచేయడం వలన అందరికీ సుపరిచితులు అని పేర్కొన్నారు. గన్నవరం మండలంలో పార్టీని మరింత పటిష్ట పరిచే నిమిత్తం సామాజిక న్యాయాన్ని పాటిస్తూ ఎస్సీలకు ప్రాధాన్యత ఇస్తూ బాలు పేరును సూచించగా పార్టీ అధిష్టానం అందుకు ఆమోద ముద్ర వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ నీలం ప్రవీణ్ కుమార్ (బాలు) కు గన్నవరం ఎం.పి.పి అనగాని రవి, జెడ్.పి.టి.సి ఎలిజబెత్ రాణి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌసాని, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ : వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చేలా చలివేంద్రాలు ఏర్పాటు చేసి చల్లని తాగునీరు మజ్జిగ అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు కోరారు. కలెక్టరేట్లో నిర్వహించే స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు ద్వారావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు ప్రారంభించారు. అర్జీదారులకు మజ్జిగ పంపిణీ చేసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది వేసవిలో ఎండలు మెండుగా వుంటాయని వాతావరణ అధికారులు అంచనా వేస్తున్నారన్నారు. ఇప్పటికే నగరంలో ఎండ తీవ్రత పెరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుండే కాక ఇతర ప్రాంతాల నుండి నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తారన్నారు. ప్రజల ఎండ తీవ్రత నుండి తట్టుకునేందుకు చలువ పందిళ్ళను ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. రద్దీ ప్రాంతాలలో ప్రజలకు నీడను కల్పించేలా వ్యాపారస్తులు చర్యలు తీసుకోవాలన్నారు. . ద్వారావతి ఫౌండేషన్ ఛైర్మన్ జి. సంతోష్ కుమార్ సాయి ప్రతి ఆదివారం పాత బస్టీలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి పేదలకు ఉచిత వైద్య సహాయం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ద్వారావతి ఫౌండేషన్ ప్రతినిధులు వై సుధాకర్, టి బాలాజీ, డి. కాసిమ్ పాల్గొన్నారు.

'ఉషారామా'లో ముగిసిన వర్క్షాప్

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో గత ఆరు రోజులుగా జరుగుతున్న ఈ ట్యాబ్స్ సాఫ్ట్వేర్ వర్క్ షాప్ సోమవారంతో ముగిసింది. ఉషారామా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఈ - ట్యాబ్స్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్స్ క్యాడ్ సెంటర్ వర్క్ షాప్ ను నిర్వహించింది. ఇ-ట్యాబ్ల సాఫ్ట్ వేర్, ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీలో దాని అప్లికేషన్లపై లోతైన అవగాహన అందించ డానికి ఈ వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్ షాప్ లో విద్యార్థులు, అధ్యాపకులు సహా 67 మంది పాల్గొన్నారు. ఈ -ట్యాబ్స్ సాఫ్ట్ వేర్ ఇన్స్టాలేషన్, ప్రాథమిక కార్యకలాపాలు, అధునాతన ఫీచర్లు వంటి అంశాలను కవర్ చేస్తూ ఉపన్యాసాలు హ్యాండ్-ఆన్ సెషన్లు నిర్వహించారు. ఈ-ట్యాబ్స్ సాఫ్ట్వేర్ రంగం లోని నిపుణులు నైపుణ్యాన్ని పంచుకున్నారు. హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్-సివిల్ ఇంజనీరింగ్ కే.వి.శివకుమార్ బాబు, ఉషారామ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలు ఆపాలని ధర్నా

ధర్నా చేస్తున్న నిమ్మగడ్డ దళిత రైతులు

ప్రజాశక్తి-చల్లపల్లి : దళిత రైతుల లంకల భూమి సమీపంలో అక్రమంగా తవ్వుతున్న ఇసుకలు తవ్వకాలు ఆపాలని ఆపాలని నిమ్మగడ్డ దళిత రైతులు విజ్ఞప్తి చేశారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితముగా మండల పరిధిలోని నిమ్మగడ్డ గ్రామానికి చెందిన దళితులకు నాటి ప్రభుత్వం సొసైటీ ద్వారా 1983 వ సంవత్సరంలో 300 ఎకరాల లంక భూములను దళితులకు పంపిణీ చేశారు. నాటి నుండి నేటి వరకు ఆ భూముల పై ఆధారపడి 700 మంది పేద ప్రజల జీవిస్తున్నామని, కానీ ఇటీవల కాలంలో జగనన్న కాలనీ లేబెట్ల పేరుతో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా టిప్పర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారన్నారు. వా లంక భూముల పక్కనే ఇసుక తవ్వటం వలన భూగర్భ జలాలు మార్పు చెంది ఉప్పునీరుగా మారుతున్నాయని, పంటలు కూడా పండడంలేదన్నారు. కావునా వెంటనే లంక భూముల పక్కనుండి ఇసుక తరలింపు ఆపాలని కోరారు. ఈకార్యక్రమంలో మాతంగి శ్రీనివాసరావు మాతంగి సర్వేశ్వరరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలు షెడ్డు నిర్మిస్తాం...

గ్రామస్తులతో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము

ప్రజాశక్తి - గుడివాడ/నందివాడ : గ్రామస్తుల కోరిన విధంగా షెడ్డు నిర్మాణం చెయిస్తానని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము హామీ ఇచ్చారు. నందివాడ మండలం అనమనపూడి గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామంలో సోమవారం పర్యటించిన వెనిగండ్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము గ్రామంలోని అంగన్ వాడి కేంద్రం దగ్గర గ్రామస్తులతో సమావేశమయ్యారు. గ్రామంలోని సమస్యలపై ప్రజలతో చర్చించగా కమ్యూనిటీ హాల్ కోసం షెడ్డు నిర్మించి ఇవ్వాలని కోరడంతో గ్రామస్తుల కోరిక మేరకు షెడ్డు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడుసుమిల్లి కృష్ణ, శంకరంపాడు సర్పంచ్ కైలాసుబ్బారావు, కూచిపూడి సత్యం, వంగలపూడి మురళి, గొరుముచ్చువెంకట నరసింహారావు, గ్రామస్తులు గోట్రు ఏసు పాదం, కొర్నేలియాస్ , కృష్ణ , సురేష్, తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : జనసేన పార్టీ ఆవిర్భావ సభకు విచ్చేయు ప్రజలకు ఆహార పంపిణీ నిమిత్తం జనసేన పార్టీ మచిలీపట్నం 5 డివిజన్ ఇంచార్జి తరుణ్ కుమార్ ఫ్రెండ్ సర్కిల్ నరహరిశెట్టి ప్రసాద్, పినిశెట్టి శ్రీ గణేష్, పినిశెట్టి వివేక్, శరన్, సునీల్ పినిశెట్టి భువన్ తేజ, పినిశెట్టి దినేష్, దిలీప్, పవన్, నాని ,భువనతేజ, చలమల శెట్టి రాగూర్, చలమల శెట్టి యశ్వంత్ తమ వంతు సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని మచిలీ పట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణకు సోమవారం అందజేశారు.

18న ఐదో విడత గ్రామదర్శనికి చర్యలు

- కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 18వ తే శనివారం గ్రామదర్శిని ఐదవ విడత కార్యక్రమాకి అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్ మీటింగ్ హాలులో జాయింట్ కలెక్టరు డా. అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, కె.ఆర్.ఆర్.పి డిప్యూటి కలెక్టర్ బి. శివనారాయణ రెడ్డి, జిల్లా అధికారులతో కలసి స్పందన నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఇప్పటి వరకు నిర్వహించిన గ్రామదర్శినిలో వచ్చిన సమస్యలు పరిష్కారంపై గురువారం సమీక్షిస్తామని ఈ లోగా పెండింగ్ పరిష్కరించాలని సూచించారు. గ్రామదర్శిని ప్రత్యేక అధికారిగానే కాకుండా శాఖాపరమైన అధికారిగా, మండల ప్రత్యేకాధికారిగా, మూడు పాత్రలు పోషించవలసి ఉంటుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే స్పందన లాగిన్ "జగనన్నకు చెబుదాం" మధ్యుల్లో పెండింగ్ అర్జీలు కలెక్టర్ సమీక్షించారు. ఇంత వరకు పెండింగ్ అర్జీలు పరిశీలించకుండా ఉన్న అధికారులు వెంటనే అర్జీలు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ కేసులు రాకుండా గడువులోగా స్పందన అర్జీలు పరిష్కరించాలన్నారు. స్పందనలో ప్రజల నుండి వచ్చే అర్జీలు పరిష్కారానికి జిల్లా కలెక్టర్ అయా మండల తహసిల్దార్లు, ఎంపిడివోతో విడియో కాన్ఫరెన్సు ద్వారా సూచనలు జారీ చేస్తారన్నారు. ఈ క్రమంలో 1, 2 చోట్ల మండలాధికారులు స్పందనలో లేకపోవడం కలెక్టర్ గమనించి స్పందన కార్యక్రమం ప్రారంభంలో తహసిల్దార్లు, ఎంపిడివో హాజరు తీసుకోని రిపోర్టు చేయాలని కలెక్టరేట్ సిబ్బందిని ఆదేశించారు.

14న జిల్లా వ్యాప్తంగా డివార్మింగ్ డే

ఈ నెల 14వ తేది మంగళవారం జిల్లా వ్యాప్తంగా డివార్మింగ్ డే కార్యక్రమం అమలు చేయ న్నారు. ఏడాది దాటిన పిల్లల నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లల వరకు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశా లలు, జూనియర్ కళాశాలల విద్యార్థులు, అంగన్వాడి కేంద్రాలు, సంక్షేమశాఖ హాస్టళ్ల విద్యార్థులకు తప్పని సరిగా అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా ఇప్పించా లని, ముఖ్యంగా పెనమలూరు ప్రాంతంలో ప్రయివేట్ విద్యాసంస్థల విద్యార్థులపై దృష్టి సారించాలన్నారు. ఇన్ఫ్లెంజ వ్యాప్తి నివారణ చర్యల్లో భాగంగా జిల్లాలో ఫ్రీవర్ సర్వే ప్రారంభ మయిందని అన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి మరియు హౌసింగ్ జి.వి. సూర్యనారాయణ, సిపివో వై, శ్రీలత, డిఎస్ ఇన్ చార్జి వో పార్వతి, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కే సరస్వతి,డిఆర్ డిఎ పిడి సిఎస్ఆర్ ప్రసాద్, డిపివో నాగేశ్వర నాయక్, డిఎల్ డివో సుబ్బారావు, డిఎంఅండ్ హెచ్చో డా. గీతాబాయి తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మందులు అందించాలి

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లా వ్యాప్తంగా ప్రతి చిన్నారికి అల్బెండ జోల్ నులిపురుగు నివారణ మాత్రను పంపిణీ చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలను తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు.ఈనెల 14వ తేదిన నిర్వహించనున్న నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డివార్మింగ్ డే) కార్యక్రమ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు స్పందన పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణమవుతున్న నులిపురుగులను నివారించాల్సిన అవసరం ఉందన్నారు. ఏడాది సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు లోపు ప్రతి చిన్నారికి అల్బెండజోల్ నులిపురుగు నివారణ మాత్రను పంపిణీ చేసేందుకు వైద్య అధికారులు రంగం సిద్ధం చేశారన్నారు. మాత్రను చేతితో తాకరాదని కేవలం చెంచాలతో మాత్రమే పిల్లలకు అందించా లన్నారు. నులిపురుగు వలన కలిగే దృష్ఫలితాలను తల్లిదండ్రులకు వివరించి మాత్రలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్వో కె.మోహన్కుమార్, డియంహెచ్వో డాక్టర్ సుహాసిని, ఐసిడిఎస్ పిడి జి. ఉమాదేవి, డిఇవో సివి రేణుక, జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డా. ఉషారాణి పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ప్రాజెక్టుల విలీనం ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: పరిపాలన సౌలభ్యం కోసం నియోజకవర్గానికో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని మాత్రమే ఉంచి మిగిలిన వాటిని విలీనం చేసేందుకు రంగం సిద్ధమైంది. గతంలో కొన్ని నియోజకవర్గాల్లో రెండు ప్రాజెక్టు కార్యాలయాలు ఉన్నాయి. దీంతో పాటు ఒక నియోజకవర్గంలో మండలం ఉంటే మరో నియోజకవర్గ కేంద్రంలోని కార్యాలయానికి కేటాయించారు. దీనికి తోడు జిల్లాల విభజన కూడా జరిగింది. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని భావించిన కేంద్రాలను విలీనం చేసేందుకు జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. అదే విధంగా మండలంలోని అంగన్వాడీ కేంద్రాలన్నింటిని ఒక కార్యాలయం పరిధిలో ఉంచారు. గతంలో కంకిపాడు ప్రాజెక్టు (కృష్ణా) పరిధిలోని విజయవాడ రూరల్ మండలంలోని 93 అంగన్వాడీ కేంద్రాలను విజయవాడ అర్బన్ ప్రాజెక్టుకు మార్చనున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపినట్లు ఎన్టీఆర్ జిల్లా పీడీ ఉమాదేవి చెప్పారు. ఇదిలా వుండగా ఎన్టీఆర్ జిల్లాలో మూడు ప్రాజెక్టు కార్యాలయాలను తొలగించాలని నిర్ణయించారు. వీటిలో సిబ్బందిని బదిలీ చేశారు. త్వరలో రద్దు చేసి ప్రాజెక్టు కార్యాలయాలను పూర్తిగా తరలించనున్నట్లు సమాచారం. కంచికచర్ల, విస్సన్నపేట, రెడ్డిగూడెం ప్రాజెక్టు కార్యాలయాలను రద్దు చేశారు. నందిగామలోకి కంచికచర్ల, తిరువూరులోకి విస్సన్నపేట, మైలవరంలోకి రెడ్డిగూడెం కార్యాలయాలను విలీనం చేశారు. నందిగామ ప్రాజెక్టు పరిధిలో ఉన్న పెనుగంచిప్రోలు మండలంలోని 54 అంగన్వాడీ కేంద్రాలను చిల్లకల్లు ప్రాజెక్టులో కలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న నందిగామ మండలంలోని 11 ఏటిపట్టు గ్రామాలను మాత్రం నందిగామ కార్యాలయంలోనే ఉంచినట్లు సమాచారం. ఈ మార్పుల ప్రక్రియ వచ్చే నెల నుంచి అమల్లోకి రానున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

ధాన్యం డబ్బులు కోరుతూ భిక్షాటన

ప్రజాశక్తి-నందిగామ: ధాన్యం బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ నందిగామ పట్టణంలో గాంధీ సెంటర్లో టిడిపి ఆధ్వర్యంలో రైతులు సోమవారం భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు శ్రీరామ్ రాజగోపాల్, తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో ధాన్యాన్ని రైతుల వద్ద కొనుగోలు చేసి మూడు నెలలు కావస్తున్నా డబ్బులు నేటికీ వారి ఖాతాకు జమ కాలేదన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో మొత్తం రూ.85 కోట్ల వరకు బకాయిలు రైతులకు రావాల్సి ఉందన్నారు. అనంతరం నందిగామ ఆర్డిఓ రవీంద్రరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు వీరంకి వీరస్వామి, తోట నాగమల్లేశ్వరరావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భవిష్యత్తు కార్యాచరణపై శిక్షణ

ప్రజాశక్తి-విజయవాడరూరల్: ఎనికేపాడు లోని ఎస్సార్కె ఫౌండేషన్ వారి విజయ మహిళ ఫార్మసీ కళాశాలలో మహిళా విద్యార్థులకు భవిష్యత్తు కార్యాచరణపై సోమవారం శిక్షణ తరగతులు ప్రారంభించారు. వాయిస్ ఫర్ గర్ల్స్ అనే ప్రభుత్వేతర సంస్థ ఆధ్వర్యంలో ఊర్జా ప్రాజెక్ట్ లో భాగంగా కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థినిలకు సురక్షణ, సంరక్షణ, ఆరోగ్యము, స్త్రీ హక్కులు, భవిష్యత్తు జీవిత కార్యాచరణలో భాగంగా కమ్యూనికేషన్ స్కిల్స్ ఉద్యోగం సంపాదించడం ఎలా సొంత నిర్ణయాలను తీసుకోవడం ఎలా సమస్యలను పరిష్కరించుకోవడం ఎలా అను అంశములపై కార్యాచరణ ఆధారంగా శిక్షణ తరగతులు 8 రోజుల వరకు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె పద్మలత తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లిక ప్రాజెక్టు మేనేజర్ శ్రీహర్ష ట్రైనర్, కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-వత్సవాయి: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ కోరారు. పేద బడుగు బలహీనవర్గాల ప్రజలు పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కార్పొరేట్లకు మేలు చేసేలా ఉన్న బడ్జెట్‌ను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలన్నారు.

కన్నెవీడులో కంటి పరీక్షలు

ప్రజాశక్తి-వత్సవాయి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని వత్సవాయి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సుష్మ అన్నారు. సోమవారం మండలంలోని కన్నెవీడు గ్రామంలో డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో సంవత్సరాలు పైబడిన వారు వద్దులు మహిళలు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం రెండు రోజులు పాటు నిర్వహిస్తామని అన్నారు. 35 మందికి 32 మందికి కళ్లద్దాలు, ముగ్గురికి ఆపరేషన్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం వైద్యాధికారి జి శ్రీనివాసరావు, జవహర్లాల్, లక్ష్మీ తిరుపతమ్మ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలకృష్ణకు అభినందన

ప్రజాశక్తి-వత్సవాయి: చదువుతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు కూడా ఎంతో అవసరమని చిట్యాల మాజీ సర్పంచి మారెళ్ల పుల్లారెడ్డి అన్నారు. సోమవారం వత్సవాయి గ్రామంలో నేషనల్ కబడ్డీకి సెలక్ట్ అయిన చంద్రగిరి గోపాలకృష్ణని అభినందించారు. నేపాల్‌లో జరుగుతున్న పోటీల్లో గోపాలకృష్ణ పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల జడ్పిటిసి ఏసపోగు దేవమణి శ్రీనివాస్, వైసిపి మండల అధ్యక్షుడు గాదెల రామారావు, మాజీ సర్పంచ్ గుత్త శంకర్రావు, వైస్ సర్పంచి చింతల ఏడుకొండలు, బత్తుల జానకిరామయ్య పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరు మృతి

ప్రజాశక్తి-వీరులపాడు: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ వ్యక్తి తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన చాటపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సోమేశ్వరరావు తెలిపిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన అంబోజీ దుర్గాప్రసాద్ (25) జెసిబి డ్రైవర్గా పనిచేస్తున్నాడు. కీసర గ్రామంలో పని ముగించుకుని ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో గ్రామానికి వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడిపోవడంతో దుర్గాప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. రైతులు రహదారిపై నీళ్ల పెడుతూ నిర్లక్ష్యంగా కర్రలు వేయడం వల్లే తన భర్త మృతిచెందాడని వారిపై చర్యలు తీసుకోవాలని మృతుని భార్య అన్నమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

రాఘవాపురం సాగుదారులకు పట్టాలివ్వాలి : సిపిఎం



ప్రజాశక్తి-నందిగామ: మండలంలోని రాఘవాపురం గ్రామ సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాగుదారులు నందిగామ ఆర్డిఓ రవీంద్రరావు, తహశీల్దార్ నరసింహారావులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ రాఘవాపురం గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన సుమారు 59 మంది లబ్ధిదారులు గత 15 సంవత్సరాల నుండి ఆర్ఎస్ నెంబర్ 1 కొండపోరంబోకు సాగు చేసుకుని జీవిస్తున్నారన్నారు. దీనిపై తహశీల్దార్ మాట్లాడుతూ ఇప్పటికే లబ్ధిదారుల సాగు విస్తీర్ణం సర్వే చేయడం జరిగిందని, త్వరలోనే లబ్ధిదారులందరికీ పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, కటారపు విద్యాసాగరరావు, వెంపటి రఘు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణ పరిధిలో 13వ వార్డులో సోమవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం పర్యటించారు. వార్డులో ప్రతి వీధి తిరిగుతూ ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వధాగా పోతున్న కుళాయిలకు క్యాప్‌లను ఏర్పాటు చేయమని సిబ్బందికి సూచించారు. బోర్ల పనితీరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ గద్దె రమేష్ పాల్గొన్నారు.

బచ్చుల అర్జునుడికి నివాళి

ప్రజాశక్తి-విజయవాడరూరల్: టిడిపి సీనియర్ నేత, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అకాల మరణం తీరనిలోటని తెలుగు యువత విజయవాడ రూరల్ నాయకులు పేర్కొన్నారు. బందరులో ఉన్న అర్జునుడు కుమారులు బచ్చుల బోస్, నాగబాబులను సోమవారం తెలుగు యువత మండల అధ్యక్షులు గంపా శ్రీనివాస యాదవ్, కొండేటి శ్రీనివాస్ గౌడ్, కందుల లీలా కృష్ణయాదవ్, కందుల తిరుపతిరావు పరామర్శించారు. ఈ సందర్భంగా బచ్చుల అర్జునుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఉదయభాను స్వగృహంలో సోమవారం మండలంలోని బలుసుపాడు గ్రామ ఉపసర్పంచ్ అమ్మనబోయిన సుందరరావుకి అనారోగ్య కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం ముందస్తు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.3.20 లక్షలు మంజూరు పత్రాన్ని లబ్ధిదారునికి ఎమ్మెల్యే సామినేని ఉదయభాను చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యడ్లపల్లి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు కార్యదర్శిగా జుబేర్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వక్ఫ్ బోర్డు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన వైసిపి పట్టణ మాజీ యూత్ అధ్యక్షులు షేక్ జుబేర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను నివాసంలో జరిగిన కార్యక్రమంలో జుబేర్‌ని సామినేని ఉదయభాను అభినందించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముస్లిం సంక్షేమానికై ఏర్పాటు చేసిన వక్ఫ్ బోర్డు అభివృద్ధికి కృషి చేసి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

పలువురికి నివాళి

ప్రజాశక్తి-నందిగామ: వైసిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి చల్లా బ్రహ్మం మాతృమూర్తి చల్లా సరోజిని సంస్మరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ తాతయ్య ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వైసిపి 18వ వార్డు ఇన్‌ఛార్జి బందారు వెంకట్రావు తండ్రి బందారు రాములు సంస్మరణ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మదర్సాకు ఎంఎల్ఎ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-భవానీపురం: హెచ్‌బి కాలనీలో ఏర్పాటు చేసిన మదర్సాను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ముస్లింలకు ఏ సమస్య ఉన్నా తన దష్టికి తీసుకు రావాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజా, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ వాజిద్ ఖాన్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ గౌస్ మొహిద్దీన్, మదర్సా వ్యవస్థాపకులు హఫీజ్ ఉమర్ ఫారూఖ్ సిద్దిఖీ, 41వ డివిజన్ కార్పొరేటర్ ఎం.డి.ఇర్ఫాన్ పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు స్వాధీనం చేయాలని వినతి

ప్రజాశక్తి-తిరువూరు: టిడ్కో ఇళ్లు త్వరగా పూర్తి చేసి లబ్దిదారులకు స్వాధీనం చేయాలని, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్ రూ.5 లక్షలకు పెంచాలని, సూర్యా రెస్టారెంట్ రోడ్డు నిర్మించాలని, దోమల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తూము కృష్ణయ్య, కొత్తపల్లి సుందరరావు, ఉదయ్, సుభాని పాల్గొన్నారు.

సాహితీవనంలో విరబూసిన మల్లె 'మొల్లమాంబ'

ప్రజాశక్తి-విజయవాడరూరల్: వాల్మీకి రామాయణాన్ని తెలుగులో రచించి ఆంధ్రుల మన్ననలు పొందిన మహాకవయిత్రి మొల్లమాంబ (కుమ్మరి) అని పలువురు పేర్కొన్నారు. నున్నలో కుమ్మరి శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిన శ్రీనివాసరావు అధ్యక్షతన మొల్లమాంబ జయంతి వేడుకలు సోమవారం జరిగాయి. ఆమెను ప్రతి మహిళా ఆదర్శంగా తీసుకోవాలని విజయవాడ రూరల్ జడ్పిటిసి కె.సువర్ణరాజు, కార్పొరేటర్లు ఎ.విజయలక్ష్మి, ఎం.తిరుపతమ్మ, రామవరప్పాడు సర్పంచ్ వి.శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం పలువురుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, నున్న ఉప సర్పంచ్ కలకోటి బ్రహ్మానందరెడ్డి, సంఘ నాయకులు దుర్గాప్రసాద్, మూర్తి, వి.ఆర్.ఓ తోర్లికొండ శంకర్, సీనియర్ జర్నలిస్టులు ఎం.ఫణికుమార్, దాసరి కామేశ్వరరావు, గంపా శ్రీనివాసయాదవ్, రాజు, శ్రీహరి, శివ తదితరులు పాల్గొన్నారు.

21న ఆశ వర్కర్ల సమస్యలపై ధర్నా

● జయప్రదానికి ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఎ.కమల పిలుపు

మాట్లాడుతున్న ఎ.కమల

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 21న కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఎ. కమల పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో కమల మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం నిబంధనలకు విరుద్ధంగా 3000 నుండి 5000 జనాభాకు ఆశ వర్కర్లు కి కేటాయించడంతో పని భారం పెరిగిందని ,రకరకాల సర్వే పేరుతో సంవత్సరానికి 30 రికార్డులు రాస్తున్నారు అని, ఈ రికార్డులు కయ్యే ఖర్చు ఆశ వర్కర్లే భరించాల్సి వస్తుందన్నారు. అంతేకాకుండా వ్యాక్సిన్ క్యారియర్స్, మందులు పి.హెచ్.సి లు నుండి తీసుకురావాల్సిన బాధ్యత ఆశా వర్కర్లదేనని, కొన్నిచోట్ల అధికారులు చెప్తున్నారని ,దీని వలన వచ్చే వేతనంలో సగం రవాణా చార్జీలకే ఖర్చవుతుందన్నారు. కొన్ని సచివాలయాల్లో రోజంతా అధికారులతో పాటు ఉండాలని, అటెండెన్స్ మెయింటెయిన్ చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు పనిచేయకపోయినా ఎన్ ఎల్ ఈ పి,ఎన్ సి డిబి సి డి యాప్ లు డౌన్ లోడ్ చేసుకుని వర్క్ చేయాలని, లేదంటే వేతనాలు ఆపేస్తామని, అధికారులు బెదిరించటం సరైంది కాదన్నారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం 26000/- రూ ఇవ్వాలని, ఆశ వర్కర్ల నియామకాలను విలేజ్ శానిటేషన్ కమిటీలకు అప్పగించరాదని, ప్రభుత్వమే నియామకాలు చేపట్టాలని, ఆశ వర్కర్ల పోస్టులలో రాజకీయ నాయకుల జోక్యం ఉండరాదని, ఆశ వర్కర్లకు సంబంధం లేని మరి ఏ ఇతరపనులు చేయించ రాదని, అధికారుల వేధింపులు, బెదిరింపులు ఆపాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం మార్చి, 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా డి.ఎం.హెచ్.ఓ కార్యాలయం వద్ద ,ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమాల్లో ఆశ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఆశ వర్కర్స్ యూనియన్, జిల్లా ప్రధాన కార్యదర్శి, పి. ధనశ్రీ, జిల్లా అధ్యక్షురాలు జి.కుమారి, కోశాధికారి వి.కిరణ్మయి, ఉపాధ్యక్షురాలువి. స్వరూప, కె. చందన, యం.సరోజ, బి.రాణిమ్మ,డి. సావిత్రి, జి.కోమలి,బి.చంద్ర, వెంకటలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' జయప్రదానికి కరపత్రాల పంపిణీ

గన్నవరంలో...

పెదపారుపూడిలో...

ప్రజాశక్తి-గన్నవరం : బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గన్నవరం పట్టణంలో సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి యస్. సాంబశివరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆంజనేయులు, సిఐటియు నాయకులు మిరప నాగేశ్వరరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. గాజులపేట, ముస్లిం పేట, యాదవుల పేట ఏరియాల్లో ఇంటింటికి తిరిగి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో జరుగుతున్న ఆర్థిక దోపిడీని వ్యతిరేకించాలని కోరారు. ప్రభుత్వ రంగం ఉండాలంటే బిజెపి గద్దె దిగాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రధాని మోదీ అంబానీ, అంబానీలకు ఊడిగం చేస్తూ దేశ సంపదను దోచిపెడుతున్నారని చెప్పారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి** : కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహాధర్నాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఉప్పల అనుష అన్నారు. సోమవారం పెదపారుపూడి మండలం ఈదురు మద్దాలి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ కార్మికుల రైతుల ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అధికారమే పరమావధిగా అన్నట్లు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన నిరసనగా ఢిల్లీలో జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

గన్నవరం చేరిన సంగ్రామ పాదయాత్ర

ప్రజాశక్తి-గన్నవరం : ఎస్‌సి వర్గీకరణ లక్ష్య సాధనకై గత 29 ఏళ్ళుగా నిరుపేద దళితుల పక్షాన అలుపెరగని పోరాటం ఎమ్మార్పీఎస్ చేస్తోందని ఆ సంఘ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు అన్నారు. మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా నుండి ప్రారంభించిన సంగ్రామ పాదయాత్ర సోమవారం కృష్ణా జిల్లా గన్నవరానికి చేరుకుంది. ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం నమ్మించి మోసం చేస్తోందన్నారు. వర్గీకరణ చేయకపోతే ఏప్రిల్ నెల 3 వ తేదీ నాటికి రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది మాదిగ ప్రజలందరితో విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అలాగే 4వ తేదీన జాతీయ రహదారుల దిగ్బంధం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నియోజకవర్గ కన్వీనర్ మంద వేణు, గన్నవరం సర్పంచ్ నిడమర్రి సౌజన్య, ఎంఈఎఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవరపల్లి విక్టర్ బాబు, ఎన్టీఆర్ జిల్లా ఎమ్మెస్పీ కన్వీనర్ కోట దానియేలు మాదిగ, కృష్ణా జిల్లా ఎమ్మెస్పీ కన్వీనర్ కొల్లూరు బసవా మాదిగ పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌కు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : జాతీయ సీనియర్ ఫెన్సింగ్ చాంపి యన్‌షిప్ పోటీలకు విజయవాడ శ్రీచైతన్య జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం బై.పి.సి విద్యార్థిని డి.నాగ ప్రత్యూష ఎంపికైంది. ఈ నెల 10, 11 తేదీలలో తూర్పుగోదావరి జిల్లా కాకినాడ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సీనియర్ ఫెన్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో కృష్ణాజిల్లా నుండి (గన్నవరం చైతన్య స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారిణి) ప్రాతినిధ్యం వహించి వ్యక్తిగత విభాగం నుండి కాంస్య పతకాన్ని చేజిక్కించుకున్నట్లు కృష్ణాజిల్లా కార్యదర్శి నాగ సతీష్ బాబు తెలిపారు. ప్రతిభ కనబరచిన నాగ ప్రత్యూష జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. ఈనెల 25 నుండి 28 వరకు మహారాష్ట్రలోని పూనే లో జరగనున్న జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరపున ప్రత్యూష ప్రాతినిధ్యం వహిస్తుందని సతీష్ తెలిపారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం : కరాటే అండర్ -12 విభాగంలో చిలక లూరిపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో గన్నవరం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసలు పొందారు. సోమవారం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కరాటేలో పతకాలు సాధించిన విద్యార్థుల అభినందన కార్యక్రమం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్రస్థాయి పోటీల్లో వివిధ జిల్లాల నుంచి 900 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కృష్ణ జిల్లా గన్నవరం షాట్‌ఓవెన్ స్కూల్ నుంచి 26 మంది పాల్గొన్నారు. వీరిలో అండర్ - 12 విభాగం లో.. డి. మాన్య, కె. చంద్రశేఖర, కె. భావేష్, బి. సంజయ్ రాణా, పి. యోగిత్, బి. ధ్రువ, కె. సలోమి, బి. ధనుష్, పి.సాయి షణ్ముఖ, పి. భవ్య ప్రథమ స్థానం సంపాదించారు. అండర్ 12 కాయ్ విభాగంలో..దవిక, బుయిక్, దీపక్ సాయి, హర్షిత్, మాడ్విక్, కార్తీక్ ద్వితీయ స్థానంలో నిలిచారు. అండర్ - 12 విభాగంలో... రూపేష్, జయంత్, ఆర్య, ఆదిత్య, దుర్గారావులు తృతీయ స్థానాలు పొందారు. విజేతలైన బాల బాలికలకు గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మదుపల్లి బాల కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులు కె.ఎన్.బాబూరావు, చిమట రామారావు, వై. శ్రీనివాసరావు. వి.వి. ఎలీషా, వ్యవస్థాపక అధ్యక్షులు ముక్కామల సుబ్బారావు చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందించి ప్రశంసించారు. కరాటే కోచ్ యు.వెంకటరావును అభినందించారు.

అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : అదాని ఆర్థిక కుంభకోణంకు బీజేపీ ప్రభుత్వ మద్దతును నిరసిస్తూ చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని అడ్డుకుని, రాష్ట్ర నలుమూలలో కాంగ్రెస్ నాయకుల అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు, ప్రభుత్వం చలో రాజ్ భవన్ కార్యక్రమము విఫలం చేయాలని చూశారన్నారు. నిరసన కార్యక్రమం విజయవంతం కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హర్షం వక్తం చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటంలో ముందు ఉంటుందన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని 19 గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో ఎటువంటి అవకతవకలు జరక్కుండా ఆయా గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు ద్వారా సక్రమంగా పనులు నిర్వహించాలని ఏపీవో నత్త స్వార్థి సోమవారం తెలిపారు. మండలంలో 1546 ఉపాధి కూలీలు పనిచేస్తున్నారని స్వార్థి తెలిపారు. మహేశ్వరపురం గ్రామంలో చెరువు తవ్వకానికి ముందుగా విపరీతంగా ఉన్న జమ్మును తొలగించటానికి జాబ్ కార్డు ఉన్న ఉపాధి హామీ కూలీలతో చేస్తున్న పనులను స్వార్థి సోమవారం పరిశీలించారు. టెక్నికల్ అసిస్టెంట్ రంగారావు, ఫీల్డ్ అసిస్టెంట్ బాజీ, తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-గుడివాడ : ప్రభుత్వం నుంచి కళాకారులకు రావలసిన అన్ని రాయితీలను తీసుకొచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని కృష్ణాజిల్లా వైఎస్ఆర్ పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుమ్మడి విజయకుమార్ అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో గుమ్మడి విజయకుమార్‌ను కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయ యుద్ధం వార్ సీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుడివాడ పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొర్ల శ్రీను, నన్నాన గ్రహీత గుమ్మడి విజయకుమార్‌లు మాట్లాడుతూ కళాకారులతో పట్టణంలో ప్రదర్శనలు ఇచ్చేందుకు కైకల కళామందిరాన్ని స్వల్ప మరమ్మత్తులతో ప్రదర్శనలకు అనువుగా తయారుచేసి ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జవాజీ గంగరాజు, అధ్యక్షులు విన్నకోట సత్యనారాయణ(పద్మామైక్ బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు పరికరాలు అందచేత

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : బందోబస్తు, బయట విధులను నిర్వర్తించే మహిళా పోలీసు సిబ్బంది సౌలభ్యం కొరకు దిశ మొబైల్ వాహనాలను మాజీ మంత్రి, శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య(నాని), జిల్లా ఎస్పీ పి జాషువా ప్రారంభించారు. జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో సోమవారం రూ 6 కోట్లు బడ్జెటుతో ట్రాఫిక్ నిర్వహణ, రహదారి ప్రమాదాలు నివారణ కొరకు స్టాపర్ బోర్డ్స్, బ్రీత్ ఎనలైజర్లను ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి అందచేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు పేర్ని నాని మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నివారించడం కోసం ప్రత్యేకంగా స్టాపర్ బోర్డులను, మద్యం తాగి వాహనాలు నడిపే వారిని నిలువరించడం కోసం బ్రీత్ అనలైజర్స్, మితిమీరిన వేగంతో ప్రయాణించకుండా నియంత్రించేందుకు స్పీడ్ గన్స్, ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించేందుకు ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు జరిగిందని తెలిపారు. మహిళా సిబ్బంది సంక్షేమ దృష్టిలో పెట్టుకొని దిశా మొబైల్ వాహనాలను ప్రారంభించటంసంతోషకరమైన అంశమని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 130 ట్రాఫిక్ స్టాపర్ బోర్డులను శాసనసభ్యులు చేతుల మీదుగా బందరు ట్రాఫిక్ పోలీసుకు అందించామన్నారు. ఈ స్టాపర్ బోర్డులు ట్రాఫిక్ నియంత్రణలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తాయని చెప్పారు.

ఈ క్రాప్ నమోదులో అభ్యంతరాలు తెలియజేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణా జిల్లాలో రబీ 2022-23 సీజన్ లో 313862.1 ఎకరాలలో ఈ క్రాప్ నమోదు పూర్తి చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మనోహరరావు ఓ ప్రకటనలో తెలిపారు. కృష్ణా జిల్లాలోని అన్నీ గ్రామాల్లో ని ఆర్.బి.కె ల వద్ద మార్చి 10వ తేదీన ఈక్రాప్ ముసాయిదా జాబితాను ప్రదర్శించామని, సామాజిక తనిఖీల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్బికె ల్లో ప్రదర్శిస్తున్న రబీ 2022-23 సీజన్ కి సంబంధించి క్రాప్ ముసాయిదా జాబిరా ఈ నెల 13 వ తేదీ నుండి 17 వరకు సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శిస్తామన్నారు.అలాగే గ్రామసభలు కూడా నిర్వహిస్తామని, జాబితాను అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే సవరణ కొరకు రైతు భరోసా కేంద్రంలో తెలియజేయాలని కోరారు. ఇ-క్రాప్ రబీ 2022-23 సీజన్ సవరణ కొరకు ఇది ఆఖరి అవకాశం అని, తుది జాబితా ప్రదర్శన తరువాత ఎటువంటి మార్పులు, చేర్పులు చేయబోమని తెలిపారు.

జనసేన ఆవిర్భావ సభకు బందరు ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి)

గ్యాలరీల్లో 50 వేలకుపైగా కుర్చీలు వేశారు. 20/10 సైజులో ఎల్ఇడి స్క్రీన్లను గ్యాలరీల్లో ఏర్పాటు చేశారు. వేదిక వెనుక 100/14 సైజ్ భారీ ఎల్ఇడి స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. బహిరంగ సభ ప్రాంగణంలో మూడు చోట్ల వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించేందుకు ఎనిమిది అంబులెన్స్‌లను ఉంచారు. వాహనాల పార్కింగ్‌కు 65 ఎకరాలను సిద్ధం చేశారు. రూట్ల వారీగా పార్కింగ్‌కు ప్లేస్‌లు కేటాయించారు. వెహికల్ పార్కింగ్ వద్దే కార్యకర్తలు, అభిమానులకు భోజనాలను సిద్ధం చేస్తున్నారు. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిపై సుల్తానగర్ వద్ద భారీ స్వాగత బ్యానర్ ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి రోడ్డుకు ఇరువైపులా జెండాలను అలంకరించారు. పవన్ కళ్యాణ్ కటౌట్లు, జెండాలు, అభిమానులు, కార్యకర్తల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. బందరు నగరంలోని ప్రధాన కూడళ్లలో, విద్యుత్ స్తంభాలకు ఫ్లెక్సీలను కట్టారు. గూడూరు మండలం కరకటూరు నుండి మచిలీపట్నం మండలం సుల్తాన్‌నగర్లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వరకు భారీగా బ్యానర్లు, ఫ్లెక్సీలు, జెండాలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. అభిమానులు బహిరంగ సభ వేదికపైకి వెళ్లి సెల్ఫీలు తీసుకుంటున్నారు. సభా ప్రాంగణం, పార్కింగ్ వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఈ సభలో తన రాజకీయ వ్యూహాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడిస్తారని ఆ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. ఆవిర్భావ సభపై వివిధ రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

గ్రామ పంచాయతీ కార్యాలయం - చంద్రాల

గుడ్లవల్లేరు మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:నిల్/2023 **తేదీ: 13.03.2023**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, చంద్రాల గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువనుదహరించిన పనులు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు అనగా ఒక సం॥ కాలము పనిచేయుటకుగాను ది. 24-03-2023వ తేదీ శుక్రవారం ఉదయం 10 గం.ల నుండి 12 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు ఉదయం 12-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రం
1.	నీటి సరఫరా-2 (ఇద్దరు	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధిలైట్లు నిర్వహణ-1 (ఒకరు)	"	"
3.	స్వీపర్-1 (ఒకరు)	"	"

నోట్ : 1.గతంలో పనిచేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2.గ్రామ పంచాయతీ నిధులను నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

(సం॥) వి.ఎలిషారావు,
పంచాయతీ కార్యదర్శి
చంద్రాల గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయితి కార్యాలయం, అనుమంచిపల్లి

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన **తేది : 13-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, అనుమంచిపల్లి గ్రామ పంచాయితి నందు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 20-03-2023 తేదీ మధ్యాహ్నం 12 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ-1ఒక్కరు	01-04-2023 నుండి 31-03-2024	5,000/-
2.	పారిశుధ్య పనులు-4 వ్యక్తులు	01-04-2023 నుండి 31-03-2024	
3.	వీధి దీపములు నిర్వహణ-1ఒక్కరు	01-04-2023 నుండి 31-03-2024	

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ పానుగంటి లక్ష్మీ త్రివేణి
సర్పంచ్
గ్రామ పంచాయితి అనుమంచిపల్లి

సం/- కె.వి.సుబ్బారావు
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి అనుమంచిపల్లి

గ్రామ పంచాయతీ కార్యాలయం - కమ్మనమోలు

నాగాయలంక మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:నిల్/2023 **తేదీ: 14.03.2023**

కృష్ణాజిల్లా నాగాయలంక మండలం కమ్మనమోలు గ్రామ పంచాయతీ నందు 2023-24 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద తెలిపిన పనులు చేయుటకు గాను ది.18-03-2023వ తేదీ ఉదయం గం.10-30ని॥లకు గ్రామ పంచాయతీ కార్యాలయములో సీల్డువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం.2.00కు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణ మరియు కార్యాలయం పనులు నిర్వహణ	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనులు నిర్వహణ	"	"

నోట్ : 1.గతంలో గ్రామ పంచాయతీలో పనిచేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2.గ్రామ పంచాయతీ నిధులను నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3.టెండర్లు నిర్వహించుటకు, రద్దుచేయుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

(సం॥) పి.విజయకుమార్,
పంచాయతీ కార్యదర్శి
కమ్మనమోలు, నాగాయలంక మండలం

గ్రామ పంచాయతీ కార్యాలయం - చోడవరం

నాగాయలంక మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:నిల్/2023 **తేదీ: 14.03.2023**

కృష్ణాజిల్లా నాగాయలంక మండలం చోడవరం గ్రామ పంచాయతీ నందు 2023-24 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద తెలిపిన పనులు చేయుటకు గాను ది.20-03-2023వ తేదీ ఉదయం గం.10-30ని॥లకు గ్రామ పంచాయతీ కార్యాలయములో సీల్డువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం.1.00కు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ పనులు నిర్వహణ	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనులు నిర్వహణ	"	"

నోట్ : 1.గతంలో గ్రామ పంచాయతీలో పనిచేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2.గ్రామ పంచాయతీ నిధులను నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3.టెండర్లు నిర్వహించుటకు, రద్దుచేయుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

(సం॥) పి.విజయకుమార్,
పంచాయతీ కార్యదర్శి
చోడవరం నాగాయలంక మండలం

మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో

ఓ.యస్. 303/2020

బిట్వీన్ :
దొండపాటి వీరమోహనరావు ... వాది
మరియు
అప్పల కిరణ్‌కుమార్, తండ్రి : మురళీ,
డోర్ నెం. 51-1-7-7, యన్.టి.ఆర్. కాలనీ,
2వ లైన్, గుణదల, విజయవాడ-4. .... ప్రతివాది

పై నెంబరులో ప్రతివాదిపై ప్రోనోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేయగా, ప్రతివాదిన్నూ, ది. 23-3-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో పరోక్షంగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

వాయిదా: 23-3-2023

పి.నాగఫణి కళ్యాణ తిలక్
అడ్వకేట్.
డోర్ నెం.29-1-12, శేషాద్రిశాస్త్రి వీధి,
గవర్నరుపేట, విజయవాడ-2.
సెల్ : 9440197815.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి, తెనాలి వారి కోర్టులో

E.P.No.120/2022 in O.S. No.285/2021

దానబోయిన హరిశ్చంద్రరావు, ... D.Hr.
Vs
ఎస్.పర్సి అండ్ 8 అదర్స్ ... J.Drs

To,

J.Drs (1) S.Parsi, Hitachi Payment Services Pvt. Ltd, 3rd Floor, 303 Metropolls, Jai Coach Compound Western Express Highway, Coragaon (East), MUMBAI-400063

(3) Ravi Venkat, Hitachi Payment Services Pvt. Ltd., Level-II, Siri Con Towers, 23/1-B, Velachary Tambaram Main Road, Pallikaranal, CHENNAI- 600100.

(4) Vishal Yaragi, Hitachi Payment Services Pvt. Ltd., 4th Floor, Plot No. 401, Silvar Metro Polls, Jai coach Compound, Western Express Highway, Coregaon (East), MUMBAI - 400063.

(5) Vishnu Narayana Reddy, M.D. Finance Saanihitha Consultancy (P) Ltd., Door No. 74/7/5/3, Donka Road, Patamana, VIJAYAWADA-10.

(6) Rakesh, Director, Sanihitha Consultancy Pvt. Ltd., Door No. 74/7/5/3, Donka Road, Patamana, VIJAYAWADA-10.

(7) Madhusudhana Rao, Area Manager, Saanihitha consultancy (P) Ltd., Plot No. 24, Ground Floor, Near Auto Nagar, Lakshmipathi Nagar, Patamata, VIJAYAWADA-10.

(8) Lakshman, Project Manager, Saanihitha Consultancy (P) Ltd., Plot No. 24, Ground Floor, Near Auto Nagar, Lakshmipathi Nagar, Patamata, VIJAYAWADA-10.

(9) CEO, Hitachi Paymant Services (P) Ltd;, Rep. by its Authorised Person, Hitachi Payment Services Pvt. Ltd;, 401, 4th Floor, Silvar Metro Polls, Jai Coach Compound, Western Express Highway, Coregaon (East), MUMBAI - 400063.

పై నెంబరు దావాలోని ఇ.పి. 120/2022లో 1, 3, 4, 5, 6, 7, 8, 9 జెడిఆర్స్ అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా, రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 3-4-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాలోని ఇ.పి. 120/2022ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 3-4-2023

తాడిబోయిన శ్రీనివాసరావు,

గ్రామపంచాయితీ కార్యాలయము - పెనమలూరు

ఆర్.ఓ.సి.నెం. 92/2022-23 **టెండరు ప్రకటన** **తేది : 13-03-2023**

కృష్ణాజిల్లా, పెనమలూరు మండలము, పెనమలూరు గ్రామ పంచాయితీ ఏరియాలో ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు ది.20-03-2023న సోమవారం ఉదయం గం॥ 11.00 గం.ల నుండి మధ్యాహ్నం 1.00 గం. వరకు పంచాయితీ స్థానిక ఏజెన్సీ / కాంట్రాక్టర్ల నుండి కార్యదర్శి వారిచే గానీ లేక వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3.00 గం॥లకు హాజరైన టెండరు దారుల సమక్షమున టెండర్లు తెరువబడును. ఇతర విషయములు పంచాయితీ కార్యాలయం పని చేయువేళలయందు తెలుసుకొనవచ్చు.

వ.నెం.	పని వివరము	కాలము		ధరావత్తు
1.	పారిశుధ్య పనుల నిర్వాహణా కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు (మంది వ్యక్తుల సేవలు)	ది. 01-04-2023 నుండి ది. 31-03-2024 వరకు	51	
2.	వీధి విద్యుత్ దీపముల రిపేరు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు (2 వ్యక్తులు)	"	2	రూ. 10,000/- డిపాజిట్
3.	మంచినీటి సరఫరా నిర్వాహణా పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు (మంది వ్యక్తుల సేవలు, ఫిట్టరు-2)	"	7	
4.	ట్రాక్టరు డ్రైవరు లైసెన్సు కలవారు (ట్రాక్టర్-3, ఆటో-1)	"	4	

నోటు :
1. గతములో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. పంచాయితీ వారిచే తయారు చేయబడిన షెడ్యూలు షరతులు వగైరా పంచాయితీ కార్యాలయంలో పొందగలరు.
3. గ్రామ పంచాయితీ నిధుల నిల్వను బట్టి నెలకి ఒక పర్యాయము సొమ్ము చెల్లించబడును.
4. కార్మికులకు విధిగా ప్రతి నెలా పేమెంట్ చేయవలెను.
5. వేజి బోర్డు నిర్ణయించిన వేతనము చెల్లించు పద్ధతిపై టెండరు దాఖలు చేయవలెను, అట్లు దాఖలు చేయని టెండర్లు తిరస్కరించబడును.
6.పి.యఫ్., ఇ.యస్.ఐ. సౌకర్యములు వర్తింపు చేయవలెను.
7. ట్రాక్టరు టెండరుదారు, డ్రైవరు హెవీలైసెన్సు గలవారైయుండి జిరాక్సు కాపీ జతపర్చవలెను.
8. గ్రామ పంచాయితీ సూచించిన ప్రదేశములలో మాత్రమే చెత్త డంపింగ్ చేయవలెను.
9. టెండరు నిర్వహించుటకు అభ్యంతరములు రద్దు అధికారములు కార్యదర్శి గారికి కలదు.

సం // శ్రీ కె.రాధాకృష్ణ
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ - పెనమలూరు.

గ్రామ పంచాయతి కార్యాలయము కృష్ణాపురం

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. **తేది:**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, కృష్ణాపురం గ్రామపంచాయతి పరిధిలో 2023-2024 సం॥మునకు ఈ దిగువ తెల్పిన పనులు నిర్వహించుటకు గాను ది. 24-03-2023న ఉదయం గం. 10.00 పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు హాజరైన టెండరు దారుల సమక్షంలో గం. 2.00 లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	ట్యాంక్ వాచర్ (2)	1 సం॥	1000/-
2.	ఎలక్ట్రీషియన్ (1)	1 సం॥	1000/-
3.	స్వీపర్ (1)	1 సం॥	1000/-

గమనిక: ఎలక్ట్రీషియన్ మోటారు ఆపరేటర్ టెండర్లు అనుభవము వున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు గ్రామపంచాయతీ ఆమోదం లోబడి మాత్రమే టెండర్లు ఆమోదించబడును.

(సం) పి.పావని
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి, కృష్ణాపురం

గ్రామ పంచాయతి కార్యాలయము, పమిడిముక్కల

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. **తేది:**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, పమిడిముక్కల గ్రామపంచాయతి పరిధిలో 2023-2024 సం॥మునకు ఈ దిగువ తెల్పిన పనులు నిర్వహించుటకు గాను ది. 24-03-2023న ఉదయం గం. 12.00 పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు హాజరైన టెండరు దారుల సమక్షంలో గం. 2.00 లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	ట్యాంక్ వాచర్ (1)	1 సం॥	1000/-
2.	ఎలక్ట్రీషియన్ (1)	1 సం॥	1000/-
3.	స్వీపర్ (1)	1 సం॥	1000/-

గమనిక: ఎలక్ట్రీషియన్ మోటారు ఆపరేటర్ టెండర్లు అనుభవము వున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు గ్రామపంచాయతీ ఆమోదం లోబడి మాత్రమే టెండర్లు ఆమోదించబడును.

(సం) పి.పావని
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి, పమిడిముక్కల

గ్రామ పంచాయతి కార్యాలయము, పెనుమెత్స

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. **తేది:**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, పెనుమెత్స గ్రామపంచాయతి పరిధిలో 2023-2024 సం॥మునకు ఈ దిగువ తెల్పిన పనులు నిర్వహించుటకు గాను ది. 24-03-2023న ఉదయం గం. 11.00 పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు హాజరైన టెండరు దారుల సమక్షంలో గం. 2.00 లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	ట్యాంక్ వాచర్ (1)	1 సం॥	1000/-
2.	ఎలక్ట్రీషియన్ (1)	1 సం॥	1000/-
3.	స్వీపర్ (1)	1 సం॥	1000/-

గమనిక: ఎలక్ట్రీషియన్ మోటారు ఆపరేటర్ టెండర్లు అనుభవము వున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు గ్రామపంచాయతీ ఆమోదం లోబడి మాత్రమే టెండర్లు ఆమోదించబడును.

(సం) పి.పావని
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి, పెనుమత్స

ఫిర్యాదులపై తక్షణమే పరిష్కారం : ఎస్‌పి ఆదేశం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : సామాన్య ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు పోలీసుశాఖను ఆశ్రయిస్తారని, వాటిని స్వీకరించి తక్షణమే చట్ట పరిధిలో పరిష్కరించేలా ప్రతి ఒక్క పోలీస్ అధికారి కషి చేయాలని జిల్లా ఎస్పీ పి జాషువా సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ప్రజల ఫిర్యాదులు స్వయంగా ఎస్పీ స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. చట్ట ప్రకారం విచారణ జరిపించి, జాప్యం లేకుండా సమస్యలను తక్షణమే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు.

స్పందనలోని ఫిర్యాదులు: ఇద్దరు కుమారులకు ఆస్తిని సమభాగాలుగా పంచినా మిగిలిన తమ పేరుమీద ఉన్న ఆస్తిని కూడా రాయాలని ఇబ్బంది పెడుతున్నారని న్యాయం చేయాలని బంటుమిల్లికు చెందిన వద్దులు ఫిర్యాదు చేశారు. ఉయ్యూరులో నివాసముండే వద్దుడు పాండురంగారావు తన పేర ఉన్న ఆస్తి మొత్తాన్ని కుమారుడు, కుమార్తె అక్రమంగా తప్పుడు పత్రాలపై సంతకాలు చేయించుకొని ఆక్రమించు కున్నారని, అడిగితే చంపాలని చూస్తున్నారని, పరిష్కారం చూపించాలని ఫిర్యాదు చేశాడు. పెనమలూరు నుండి సమీరా అనే వివాహిత తనకు వివాహమై 2 ఏళ్ళు గడుస్తున్నా అదనపు కట్నం కోసం అత్తింటి వారు, భర్త వేధింపులకు గురి చేస్తున్నారని, న్యాయం చేయమని ఫిర్యాదు చేశారు.

సమస్యలు వింటున్న ఎస్‌పి జాషువా

గర్భస్థ లింగ నిర్ధారణపై అవగాహన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం ఘంటసాల పాలెం పీహెచ్ సి పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో గర్భస్థ లింగ ఎంపిక నిషేధం చట్టం, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన వారికి చట్ట ప్రకారం శిక్ష తప్పదు అని జానపద కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని గుడివాడకు చెందిన కళా భారతీ శేఖర్ బాబు బందం వారు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్ల వివాహం వయస్సు 21 మగవాళ్ళ వివాహం వయస్సు 25 సంవత్సరాలు ఉండేలా చూసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బంది, స్థానిక మహిళ సంఘం గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, చాగంటిపాడు

తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, చాగంటిపాడు గ్రామపంచాయతీ నందు ది. 1-4-2023 నుండి 31-3-2024వ తేదీ వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్టు లేబరు పద్ధతిపై పనిచేయుటకు 22-03-2023వ తేదీ ఉదయం 11.30 గంటలకు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శిచేగానీ వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

వ.నెం.	పనివివరములు 1-4-2023 నుండి 31-3-2024 వరకు	ధరావత్తు
1.	స్వీపర్ కమ్ మెయిన్ విలేజ్ పిడబ్ల్యుఎస్ స్కీమ్ ఆపరేటర్ 1 వ్యక్తి సేవలు	రూ.1000/-
2.	ఎస్‌సి కాలనీ పిడబ్ల్యుఎస్ స్కీమ్ ఆపరేటర్ సేవలు 1 వ్యక్తి	రూ.1000/-
3.	కళ్ళంవారిపాలెం పిడబ్ల్యుఎస్ స్కీమ్ ఆపరేటర్ సేవలు 1 వ్యక్తి	రూ.1000/-
4.	ఆళ్ళవారిపాలెం పిడబ్ల్యుఎస్ స్కీమ్ ఆపరేటర్ సేవలు 1 వ్యక్తి	రూ.1000/-
5.	పిల్లివానిలంక డైరెక్ట్ పంపింగ్ స్కీమ్ నిర్వహణ 1 వ్యక్తి సేవలు	రూ.1000/-
6.	ఎలక్ట్రీషియన్ కమ్ స్విచ్‌బోర్డు ఆపరేటర్ సేవలు 1 వ్యక్తి	రూ.1000/-

నోట్ : 1 గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి వేతనము చెల్లింపు. 2) టెండర్లు రద్దు చేయుటకు, నిరాకరించుటకు గ్రామపంచాయతీ వారికి అధికారము కలదు. 3) అనుభవము కల వారికి ప్రాధాన్యత ప్రకారం అవకాశము ఇవ్వబడును.

సం॥ మర్రెడ్డి లక్ష్మి
సర్పంచ్
చాగంటిపాడు గ్రామపంచాయతీ

సం/- పి. సత్యనారాయణ
పంచాయతీ కార్యదర్శి, చాగంటిపాడు
తోట్లవల్లూరు మండలం.

గ్రామ పంచాయితీ కార్యాలయము - నాగాపురం

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం. **తేది:**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, నాగాపురం గ్రామ పంచాయతీ వారు 2023-24 సంవత్సరమునకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు ది: 15-03-2023తేది ఉదయం 12-00 గంటలకు గ్రామ పంచాయతి కార్యాలయమునందు పంచాయతి కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు నిర్వహించబడి అదే రోజు 02-00 గంటలకు హాజరయిన టెండరు దార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు మిగిలిన వివరములను ఈ కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా -1 వ్యక్తి	రూ. 1000/-లు
2.	పారిశుధ్య పనులు - 1 వ్యక్తి	రూ. 1000/-లు
3.	వీధి దీపములు పనులు - 1 వ్యక్తి	రూ. 1000/-లు

నోట్: గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతి నిల్వలను బట్టి పేమెంటు జరుపబడును.

సం// వి. సాగరరాణి,
పంచాయతి కార్యదర్శి,
గ్రామ పంచాయతి, నాగాపురం

గ్రామ పంచాయితీ కార్యాలయము - వెంట్రప్రగడ

టెండరు నోటీసు

ఆర్.ఓ .సి .నెం 22/2023-2024 **తేది.7-03-2022**

కృష్ణా జిల్లా -పెదపారుపూడి మండలం- వెంట్రప్రగడ గ్రామపంచాయితీ నందు 2023-2024 సంవత్సరం నకు కాంట్రాక్టు లేబరు వ్యక్తీగత పద్ధతి పై పని చేయుటకు సీల్డుటెండర్లు ది.16-03-2022 వతేదిన ఉదయం గం"11-00 నుండి 12- 00 వరకు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు పంచాయితీ కార్యదర్శి గారిచే గాని లేదా వారిచే అనుమతి పోదినవారిచే గాని స్వీకరించబడును.తిరిగి అదే రోజు మద్యానం 1-00 గం అప్పటికి హాజరైన టెండరు దారులు సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును.టెండరు ధఖాల చేయు వారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి టెండరు దఖాల చేయవలెను .మిగిలిన వివరములకు పంచాయితీ కార్యాలయం పని చేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును

వ.నెం.	పనిపేరు	కావాల్సిన వ్యక్తులు	పనికాలం	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు	4	1-4-2023 నుండి 31-3-2024 వరకు	ఒక్కొక్కరికి 1000/-
2.	నీటిసరఫరా	4	"	"
3.	వీధి దీపముల నిర్వహణ	1	"	"

గమనిక:- 1. పంచాయితీ నిదుల లభ్యతన బట్టి చెల్లింపు జరుపబడును
2. గతం లో పంచాయితీ నందు పనిచేసిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును

సం// అప్పికట్ల ఆశాజ్యోతి
సర్పంచ్
గ్రామ పంచాయితీ,వెంట్రప్రగడ

సం// వి.సాగర రాణి, I/C
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ ,వెంట్రప్రగడ

తెలుగు పాటకు ఆస్కార్ రావడం గర్వకారణం

ప్రజాశక్తి-అవనిగడ్డ : తెలుగు పాటకు ఆస్కార్ అవార్డు సాధించడం తెలుగు భాషకు తెలుగు జాతికి గర్వకారణమని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రశంసించారు. ట్రిబుల్ ఆర్ సినిమాకి తెలుగు పాట కు ఆస్కార్ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలుగు భాషా మాధుర్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన ట్రిబుల్ ఆర్ చిత్రా బందానికి సంగీత దర్శకుడు కీరవాణి, రచయిత చంద్రబోస్, దర్శకుడు రాజమౌళికి గాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలుగుజాతి చరిత్రలో గర్వించదగిన రోజు అని సంగీత ప్రధానమైన భాష తెలుగు భాష అని రుజువు చేసి తెలుగువారు గర్వంగా శిరసెత్తుకునేలా చేశారని బుద్ధ ప్రసాద్ అభినందించారు. అలాగే నాటు నాటు నాటు అనే పాటకు ఆస్కార్ అవార్డు రావడం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీ క్షేత్రంలోని పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, కోనపురెడ్డి చంద్రశేఖర్, క్రర సుధాకర్, అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, లుక్కా శ్రీనివాసరావు, బర్మా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలుకు రైతుల వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులను తొలగించాలని మండల పరిధిలోని లక్ష్మీపురం రైతులు స్థానిక తాసిల్దార్ కె.గోపాలకృష్ణకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. తడిచిన ధాన్యం కొనేందుకు మిల్లర్లు ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసేందుకు సంచులు కూడా లేవని విజ్ఞప్తి చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కలిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయించాలని తాసిల్దార్ కు రైతులు మొరపెట్టుకున్నారు. రైతుల విజ్ఞప్తులు ఆలకించిన తహసీల్దార్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులు మిల్లర్లతో మాట్లాడి సంచులు వచ్చేలా చూడాలని ఆదేశించారు. దెబ్బతిన్న ధాన్యం నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని సూచించారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము - పాములపాడు

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం. **తేది:**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, పాములపాడు గ్రామ పంచాయతీ వారు 2023-24 సంవత్సరమునకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు ది: 15-03-2023తేది సాయంత్రం 3-00 గంటలకు గ్రామ పంచాయతి కార్యాలయమునందు పంచాయతి కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు నిర్వహించబడి అదే రోజు 4-00 గంటలకు హాజరయిన టెండరు దార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు మిగిలిన వివరములను ఈ కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా -1 వ్యక్తి	రూ. 1000/-లు
2.	పారిశుధ్య పనులు - 1 వ్యక్తి	రూ. 1000/-లు
3.	వీధి దీపములు పనులు - 1 వ్యక్తి	రూ. 1000/-లు

నోట్: గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతి నిల్వలను బట్టి పేమెంటు జరుపబడును.

సం// వి. సాగరరాణి,
పంచాయతి కార్యదర్శి,
గ్రామ పంచాయతి, పాములపాడు.

గ్రామ పంచాయితీ కార్యాలయము - దోసపాడు

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం. **తేది:**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, దోసపాడు గ్రామ పంచాయతీ వారు 2023-24 సంవత్సరమునకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు ది: 15-03-2023తేది ఉదయం 10-00 గంటలకు గ్రామ పంచాయతి కార్యాలయమునందు పంచాయతి కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు నిర్వహించబడి అదే రోజు 11-00 గంటలకు హాజరయిన టెండరు దార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు మిగిలిన వివరములను ఈ కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా -1 వ్యక్తి	రూ. 1000/-లు
2.	పారిశుధ్య పనులు - 1 వ్యక్తి	రూ. 1000/-లు
3.	వీధి దీపములు పనులు - 1 వ్యక్తి	రూ. 1000/-లు

నోట్: గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతి నిల్వలను బట్టి పేమెంటు జరుపబడును.

సం// వి. సాగరరాణి,
పంచాయతి కార్యదర్శి,
గ్రామ పంచాయతి, దోసపాడు

సుస్థిర ఆక్వా సాగుతో అధిక లాభాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : సన్న మధ్యతరగతి ఆక్వా రైతులు సంఘాలుగా ఏర్పడి ప్రణాళికాబద్ధంగా సామూహికంగా ఆక్వా సాగు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులతో లాభాలు సాధించవచ్చునని నేషనల్ సెంటర్ ఫర్ సస్తేయినిబుల్ ఆక్వా కల్చర్(నాక్సా) స్టేట్ కోఆర్డినేటర్ జి కిరణ్ సూచించారు. సోమవారం అవనిగడ్డ లోని ఏ మార్ట్ ఫంక్షన్ హాల్ లో ప్రొడక్ట్స్ ఎక్స్పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ అనుబంధ సంస్థ నాక్సా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్టి ఆక్వా రైతుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ సంస్థ దేశంలోని ఎనిమిది కోస్టల్ తీర ప్రాంతాలలో 752 చిన్న తరహా ఆక్వా రైతు సంఘాలను ఏర్పాటు చేసిందన్నారు. ఏపీలో మరిన్ని న్యూ కస్టర్లు ఏర్పాటు చేసి సభ్యులకు సుస్థిర ఆక్వా సాగుపై అవగాహన కల్పిస్తామన్నారు. వీటిని ఆక్వా రైతు కో-ఆపరేటివ్ సొసైటీలుగా రిజిస్ట్రేషన్ చేయించి వాణిజ్యపరంగా అభివద్ధి చేస్తామన్నారు. విజయవాడ రీజినల్ ఎంపెడ ఏడి జి.రామర్, నక్స ఏపీ రీజినల్ కోఆర్డినేటర్ జి వెంకటరమణ, భావదేవరపల్లి ఫిషరీస్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ చంద్రశేఖర్, మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షుడు లకనం నాగాంజనేయులు, నాక్సా ఫీల్డ్ మేనేజర్ పి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు చేయూత

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బిలీవర్స్ ఈస్టర్న్ చర్చి ఆధ్వర్యంలో గాయత్రి, హరితల సహకారముతో ఫాదర్ కొడాలి శామ్యూల్ ఆధ్వర్యంలో 52 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఎగ్జామినేషన్ ఫీజు, పరీక్షల కిట్ అనగా ఎగ్జామ్ ప్యాడ్ ఒకటి, పెన్సిల్ లు2, పెన్నులు2, ఎరేజర్1, పెద్ద స్కేలు1, షార్పనర్ 1, విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు రావెళ్ల వరుణ కుమార్, చర్చి పెద్దలు బండారు ఆదినారాయణ మాథ్యూస్, ఉపాధ్యాయులు ఎంహెచ్. బేగ్, కరుణ కుమార్, పి.సత్యనారాయణ, వి. సాంబశివరావు, పి. అంబేద్కర్, పి యెస్ సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

డీ వార్మింగ్ డేని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరిం చుకొని ఈ నెల 14 అన్ని పాఠశాలల్లో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా లోని ఉప మండల విద్యా శాఖాధికారులు వారి పరిధిలోని పాఠశా లల ప్రధానోపా ధ్యాయులందరికి జాతీయ నులిపురుగుల దినోత్సవం గురించి తెలియజేసి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఎంపిఎ థియరీ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళా పీఠంలో ఎంపీఏ మొదటి సంవత్సరం థియరీ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ పరీక్షల్లో మొదటిరోజు కూచిపూడి క్రమ వికాసం థియరీ పేపరుపై పరీక్ష జరిగింది. పరీక్షలకు మొత్తం13 మంది హాజరు కాగా ఇన్విజిలేటర్‌గా వేదాంతం వెంకట దుర్గా భవాని , చీఫ్ సూపరింటెండెంట్ గా డాక్టర్ రామలింగ శాస్త్రి వ్యవహరించారు .

'పశ్చిమ' సమస్యలు పరిష్కరించాలి : వెలంపల్లి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెల్లంపల్లి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి నియోజకవర్గంలోని ఆయా డివిజన్ల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అధికారులతో కలిసి సోమవారం సమీక్షించారు. నియోజకవర్గ పరిధిలోని డివిజన్లకు సంబంధించి చేపట్టవలసిన అభివద్ధి పనుల వివరాలు, ప్రజలకు ఎదురౌతున్న పలు ఇబ్బందులను అధికారుల దష్టికి తీసుకువచ్చిన సందర్భంలో డివిజన్లలో టెండర్లు ఆమోదించిన పనులను వెంటనే ప్రారంభించాలని, నిర్మాణంలో ఉన్న పనులు వేగవంతము చేసి పూర్తి చేయునట్లుగా చూడాలని కోరారు. డ్రెయిన్లు, త్రాగు నీటి సరఫరా, వీది దీపాల నిర్వహణ వంటి పలు సమస్యలను తక్షణమే పరిష్కారించునట్లుగా చూడాలని అన్నారు.ఈ సందర్భంలో గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా క్షేత్ర స్థాయిలో డివిజన్లలో పర్యటించిన నేపథ్యంలో ప్రధానంగా రోడ్లు, డ్రెయిన్లు, త్రాగు నీటి సరఫరా, కొండ ప్రాంతాలలో మెట్ల మార్గం వంటి పలు ప్రధాన సమస్యలను ప్రజలు తమ దష్టికి తీసుకొచ్చారని ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వివరించారు. నగరపాలక సంస్థ ద్వారా ప్రజలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలలో ఎదురౌతున్న ఇబ్బందులకు సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, నారాయణమూర్తి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

15న అడ్మిషన్స్ డే

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: యూనిఎక్స్‌పర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు యుయస్‌ఎ, కెనడా అడ్మిషన్స్ డే నిర్వహిస్తున్నట్లు యూనిఎక్స్‌పర్ట్స్ ఎపి ఆపరేషన్ హెడ్ చైతన్య వాడవల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఆనంతరం ఆయన బందర్ రోడ్ బెంజిసర్కిల్ వద్ద గల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ యుయస్‌ఎ, కెనడాలో విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థుల కోసం అడ్మిషన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో పది విశ్వవిద్యాలయాలు పాల్గొంటాయని తెలిపారు. నేరుగా వారితో మాట్లాడి అడ్మిషన్ పొంది స్కాలర్ షిప్ విధానాన్ని గురించి తెలుసుకొని స్పాట్ అడ్మిషన్ పొందేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అడ్మిషన్ డేలో పాల్గొనే విద్యార్థులు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరంలేదని, మరిన్ని వివరాల కోసం 8978787855 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పవన్‌కల్యాణ్‌ను నమ్మి మోసపోవద్దు

కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు

ప్రజాశక్తి-విజయవాడ: జనసేన పార్టీ నాయకులు పవన్‌కళ్యాణ్ ఆస్కార్ పరఫార్మెన్స్ చేస్తున్నారని కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు విమర్శించారు. తన ఛాంబర్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్యాకేజీ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్‌కు అస్కార్ ఇస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సెలబ్రిటీ పార్టీ రెండు రోజుల నుంచి హడావిడి చేస్తోందన్నారు. పవన్‌కళ్యాణ్ బీసీ మీటింగ్‌లో ఏం మాట్లాడాడో, కాపుల సభలో ఏం మాట్లాడాడో ప్రజలే గమనించాలన్నారు. పవన్ కళ్యాణ్ని నమ్మి మోసపోవద్దన్నారు. కులాలు, మతాలు ప్రస్తావన లేకుండా పవన్ ఎక్కడ మాట్లాడలేరన్నారు. తుని రైల్ దగ్ధం ఘటనలో కాపులతో పాటు, ఇతర కులాలపై అన్యాయంగా కేసులు పెట్టినప్పుడు పవన్‌కళ్యాణ్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కాపు నాయకులను అణిచివేయాలని చంద్రబాబు పవన్ ద్వారా చూస్తున్నారన్నారు. కాపులను టార్గెట్‌గా పవన్‌కళ్యాణ్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. సామాజిక న్యాయమే ధ్యేయంగా రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదుగుతున్న జగన్‌పై చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-మైలవరం: జాతీయ యువజన క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి 9వ తేదీ వరకు నరసాపురంలో జరిగిన జాతీయ సమైక్యత శిబిరం వారు నిర్వహించిన కార్యక్రమంలో మైలవరం ఎల్‌బిఆర్‌సిఈ విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు తెలిపారు. 12 రాష్ట్రాల నుండి 200 మంది ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థి, వాలంటీర్లు పాల్గొన్నారన్నారు.

ఏపీకి ప్రాతినిధ్యం వహిస్తూ జేఎన్టీయూకే కాకినాడ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం నుండి నలుగురు విద్యార్థులు పాల్గొనగా వారిలో లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నుండి హేమహరిణి, తోడేటి నికితశ్రీ పాల్గొని భరతనాట్యం అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి.శివహరిప్రసాద్ అభినందించారు.

దుర్గగుడి హుండీల ఆదాయం రూ.2.85 కోట్లు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి మహామండపంలో సోమవారం హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. 18 రోజులకు హుండీల ద్వారా నగదు రూ.2,85,32,061, బంగారం 618 గ్రాములు, వెండి 5.430 కిలోలు, ఆన్‌లైన్ ఈ-హుండీ ద్వారా రూ.66,159 వచ్చినట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. పాలకమండలి సభ్యులు బుద్దా రాంబాబు, కేసరి నాగమణి, కట్టా సత్తయ్య, దేవిశెట్టి బాలకష్ణ, చింతా సింహాచలం, బచ్చు మాధవికష్ణ, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు, కొలుకులూరి రామసీత, అల్లూరి కష్ణవేణి, తోట్టడి వేదకుమారి లెక్కింపును పర్యవేక్షించారు.

అభివృద్ధి పనులపై సమావేశం

దుర్గగుడి పాలకమండలి ఏర్పాటు జరిగి నెల రోజులు గడిచిన సందర్భంగా సోమవారం ఆలయ ట్రస్ట్ బోర్డు కార్యాలయంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు కేసరి నాగమణి, కట్టా సత్తయ్య, బుద్ద రాంబాబు, దేవిశెట్టి బాలకష్ణ, చింతా సింహాచలం, బచ్చు మాధవి కష్ణ, నంబూరి రవి, చింకా శ్రీనివాస్, కొలుకులూరి రామ సీత, అల్లూరి కష్ణవేణి, తొట్టడి వేదకుమారి సమావేశమాయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఆలయంలో చేపట్టాల్సిన అభివద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ట్రస్ట్ బోర్డు సమావేశం నందు చర్చించి ఆమోదించిన అంశాలపై చర్చిస్తూ, ఇక నుండి ప్రతి నెల ఈ విధంగానే సమావేశం నిర్వహించి ప్రతి అంశంపై క్షుణ్ణంగా చర్చించి ఆలయ అభివద్ధికి పాటుపడాలని నిర్ణయించినట్లు చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు.

నిబద్ధత గల నాయకుడు బాలయ్య

ప్రజాశక్తి-భవానీపురం: నిబద్ధత, క్రమశిక్షణ గల నాయకుడు బాలయ్య అని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరావు అన్నారు. సీనియర్ పార్టీ నాయకులు సిహెచ్.బాలయ్య సంస్మరణ సభ సోమవారం 43వ డివిజన్ ఊర్మిళానగర్‌లో ఉప్పలపాటి శివప్రసాదరాజు అధ్యక్షతన జరిగింది. కోటేశ్వరరావు మాట్లాడుతూ వత్తి రీత్యా ఆర్టీసీ ఉద్యోగి అయిన బాలయ్య కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడిగా సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి వర్గసభ్యులు పంచదార్ల దుర్గాంబ, తాడి పైడియ్య, వైసిపి నాయకులు సూరసాని రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళలతో మానవ వికాసం

ప్రజాశక్తి-వన్‌టౌన్: కళలతో మానవ వికాసం సాధ్యమవుతుందని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. కేబీఎన్ కళాశాల డ్రమొటిక్ అసోసియేషన్, రెడ్ ఎఫ్‌ఎం రేడియో ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు డాన్స్ పోటీలను సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించిన డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు చదవుతో పాటుగా ఇతర అంశాల్లోనూ

రాణించినప్పుడు వారిలో సజనాత్మకశక్తి బయటకు వస్తుందన్నారు. నత్య పోటీలు, వక్తత్వం, క్రీడలు తదితర అంశాల ద్వారా విద్యార్థులలో భావ వ్యక్తీకరణ సామర్థ్యాలు బయటకొస్తాయన్నారు. వాటికి పదును పెట్టడానికి ఈవిధమైన పోటీలు దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, అసోసియేషన్ కన్వీనర్ వి.శేషగిరిరావు పాల్గొన్నారు.

గౌతమ్ విద్యాసంస్థల రజతోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: నగరంలోని శ్రీ గౌతమ్ విద్యాసంస్థల గొల్లపాలెం గట్టు బ్రాంచ్ రజతోత్సవ వేడుకలు ఆదివారం రాత్రి కెబిఎన్ కాలేజ్ కళావేదికపై అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీ గౌతమ విద్యా సంస్థల డైరెక్టరు ఎన్. సూర్యారావు అధ్యక్షత వహించగా రాష్ట్ర గహనిర్మాణ మంత్రి జోగి

రమేష్, వెలంపల్లి శ్రీనివాసరావు, మేయరు రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు ఎం.రాజేష్, ఎం.అప్పాజీ, బోయి సత్యబాబు, నగర ప్రముఖులు బి.శివకుమార్ పట్నాయక్ పాల్గొన్నారు. ముందుగా అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి రజతోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని చెప్పారు. వెలంపల్లి మాట్లాడుతూ మధ్యతరగతి వారికి అందుబాటులో ఫీజులు ఉన్న శ్రీ గౌతమ్ విద్యాసంస్థల్లో చదువుతో పాటుగా నత్యం, చదరంగం, కరాటే వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాలను స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీరామ్, తులసి పర్యవేక్షించగా, ఇన్‌ఛార్జిలు యమున, మధులత, రేష్మా, ఉమ, రమ తదితరులు పాల్గొన్నారు.

సిఎన్‌జి గ్యాస్, పెట్రోల్ ధరలపై నిరసన

ప్రజాశక్తి-వన్‌టౌన్: కేంద్రంలోని నరేంద్రమోడీ పరిపాలన రావణాసుర పాలనను తలపిస్తోందని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు విమర్శించారు. పెంచిన సిఎన్జీ గ్యాస్, పెట్రోలు ధరలకు వ్యతిరేకంగా విజయవాడ ఆటోవర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో ఏఐటియుసి నగర అధ్యక్షులు కె.అర్.ఆంజనేయులు అధ్యక్షతన సోమవారం చిట్టినగర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఓబులేసు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ధరల భారాన్ని వేసి వేలాది ఆటో కార్మికుల నడ్డి విరుస్తున్నారన్నారు. జగన్, మోడీ ఇద్దరు కుమ్మక్కై ఆదానితో సావాసం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుజెప్పే ప్రయత్నంలో ఉన్నారని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు దోనేపూడి శంకర్, ప్రజానాట్యమండలి కళాకారులు కేవి భాస్కరరావు, ఏఐటియుసి నగర కార్యదర్శి కొట్టు రమణారావు, చేతివత్తుల సంఘం నాయకులు తాడి పైడయ్య, మాజీ కార్పొరేటర్ డివి. రమణబాబు, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గూడేల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-భవానీపురం: 40వ డివిజన్లో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా సచివాలయానికి ప్రత్యేకంగా కేటయించబడిన రూ.20 లక్షల నిధులతో పలు అభివద్ధి పనులను శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. గడపగడపలో వచ్చిన ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కషి చేయడం జరుగుతుందన్నారు. పవన్ కళ్యాణ్ ఒక ఊసరవెల్లి అని ఆయనకి స్థిరమైన మనస్తత్వం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.